Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 211 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 27-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...



## సెప్టెంబరు 7న చంద్ర గ్రహణం...
# టీటీడీ కీలక ప్రకటన

- సెప్టెంబరు 7న చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూసివేత
- దాదాపు 12 గంటల పాటు నిలిచిపోనున్న స్వామివారి దర్శనం
- పలు ఆర్జిత సేవలను రద్దు చేసిన టీటీడీ అన్నప్రసాదం వితరణకు తాత్కాలిక విరామం
- భక్తుల కోసం 30,000 పులిహోర ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు
- సెప్టెంబరు 8 ఉదయం 6 గంటల నుంచి తిరిగి దర్శనాలు

2లో



## తెలంగాణకు హెచ్చరిక... నాలుగు రోజుల పాటు
# భారీ నుంచి అతి భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- నేడు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- రేపు ఏడు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక
- అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

2లో

## గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి
# షురూ..!

హైదరాబాద్ : రాష్ట్రంలో పం చాయతీరాజ్ సంస్థల ఎన్నికల నిర్వహణకు రా ష్ట ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలకు నిర్వహించేందుకు ఏ ర్పాట్లు చేస్తుండగా రాష్ట్ర ఎన్నికల సంఘం తన వంతు కసరత్తు చేపట్టింది. ఇందుకు గాను గ్రా మ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు రా ష్ట ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశా రు.దీనిలో భాగంగా ఈ నెల 28న గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల వద్ద వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాలను ప్రదర్శించాలని నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 29న జిల్లాల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు సమావేశం. కావాలని, 30న మండల స్థాయిలో అన్ని మండల కార్యాలయాల వద్ద అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం కావాలని సంబంధిత ఎంపిడివోలను ఆదేశించారు. ఈ నెల 28 నుంచి 30 వరకు వార్డుల వారీగా ప్రకటించిన ఓటర్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించాలని ఎన్నికల సంఘం పేర్కొంది.




- ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల
- 29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం
- సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల



## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..
# ఇక మనమే గ్లోబల్ హబ్

- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం
- 100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని మోదీ పిలుపు సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని

2లో



2లో

## విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళుతున్నారా?..
# ఇకపై ఈ రూల్స్ పాటించాల్సిందే!

- విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తులకు కొత్త నిబంధనలు
- సెప్టెంబర్ 27 నుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి
- సంప్రదాయ దుస్తులు ధరించిన వారికే అమ్మవారి దర్శనం
- ఆలయ ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లపై పూర్తి నిషేధం
- భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి కూడా వర్తించనున్న రూల్స్
- ఆలయ పవిత్రతను కాపాడేందుకే ఈ నిర్ణయం

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు:
# పాకిస్థాన్‌కు సీడీఎస్ పరోక్ష హెచ్చరిక

- ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేసిన సీడీఎస్
- శాంతిని కోరుకోవడాన్ని బలహీనతగా చూడొద్దని పరోక్ష హెచ్చరిక
- శక్తి లేని శాంతి కేవలం ఒక ఊహ మాత్రమేనని వ్యాఖ్య
- భవిష్యత్ యుద్ధాల స్వరూపాన్ని నిర్దేశించే నాలుగు కీలక అంశాల ప్రస్తావన
- వికసిత భారత్ కోసం ఆత్మనిర్భరత అవసరమని ఉద్ఘాటన
- ఆర్మీ వార్ కాలేజీలో 'రణ్ సంవాద్' సదస్సులో ప్రసంగం



2లో

"ఓం వక్ర తుండ మహాకాయ.. కోటి సూర్య సమప్రభ నిర్విఘ్నం కురుమే దేవ.. సర్వకార్యేషు సర్వదా."

# వినాయక చవితి



# శుభాకాంక్షలు



- సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ - జే. భాస్కర్

ఆనందాన్ని కలిగించి.. దుఃఖాన్ని తొలగించే .. బుద్ధిని జ్ఞానాన్ని ఇచ్చే మంగళ మూర్తి గణపతి. వినాయక చవితి శుభాకాంక్షలు.

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..

# ఇక మనమే గ్లోబల్ హబ్

**న్యూఢిల్లీ:** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.

గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి షురూ..!

ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత డిపిఓలు ఈ నెల 31న పరిష్కరించాలని తెలిపింది. సెప్టెంబర్ రెండున గ్రామపంచాయతీల పరిధిలో వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాలను ఆయా జిల్లా పంచాయతీ అధికారులు ప్రకటించాలని సూచిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారులు, అదనపు జిల్లా ఎన్నికల అధికారులు, ఎంపిడిఓలు, తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫై చేసిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది.

**గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం.. ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫై చేసిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని తెలిపింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ కొంతకాలంగా క్రితం పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

2024 జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు.

దీంతో సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు వెలువరించింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అయితే దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళుతుందనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# బ్రౌన్ రైస్‌ను రోజులో అసలు ఏ సమయంలో తింటే మంచిది..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

ఆరోగ్యం పట్ల ప్రస్తుతం చాలా మందికి శ్రద్ధ పెరిగింది. అందుకనే అధిక శాతం మంది ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ముఖ్యంగా రోజూ తినే తెల్ల అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్ తినడం ఎక్కువైంది. ఒకప్పుడు మన పూర్వీకులు, పెద్దలు బ్రౌన్ రైస్‌నే అధికంగా తినేవారు. అందుకనే వారు అన్నేళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా జీవించారు. కానీ ఇప్పుడు చిన్న వయస్సులోనే హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయి. ఇలా రోగాల బారిన పడకుండా ఉండాలంటే అందుకు బ్రౌన్ రైస్ ఎంతగానో దోహదం చేస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. తెల్ల అన్నం తినడం కన్నా కూడా బ్రౌన్ రైస్‌ను తింటేనే అధికంగా పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది.

బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఉండడం, తక్కువ గ్లైసీమిక ఇండెక్స్ విలువ ఉండడం కారణంగా ఈ రైస్‌ను తింటే పిండి పదార్థాలు నెమ్మదిగా రక్తంలో గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో ఆహారం తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారు తెల్ల అన్నంకు బదులుగా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో ఉపయోగం ఉంటుంది. బ్రౌన్ రైస్‌ను తింటే అందులో ఉండే మెగ్నిషియం, సెలీనియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్, థైరాయిడ్ ఉన్నవారికి..**



సాధారణ వైట్ రైస్ కన్నా బ్రౌన్ రైస్‌లో విటమిన్లు, మినరల్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఈ రైస్‌లో అధికంగా ఉండే మెగ్నిషియం మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక క్రియలను నిర్వహిస్తుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాలను ప్రశాంతంగా మారేలా చేస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథిని ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక థైరాయిడ్ ఉన్నవారు బ్రౌన్ రైస్‌ను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. బ్రౌన్ రైస్‌లో అనేక రకాల బి విటమిన్లు సైతం అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉండేలా చేస్తాయి.

**ఏ సమయంలో తినాలి..?**

బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయనే విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ రైస్‌ను ఎంత మోతాదులో తినాలి, రోజులో ఏ సమయంలో తినాలి.. అని చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారంటే.. బ్రౌన్ రైస్‌ను మధ్యాహ్నం లంచ్ సమయంలో తింటే మంచిది. ఈ రైస్‌లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్ ఉంటాయి. కనుక ఈ రైస్‌ను రాత్రి పూట తింటే త్వరగా జీర్ణం కాదు. జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. కాబట్టి బ్రౌన్ రైస్‌ను మధ్యాహ్నం తినాలి. ఉదయం 1 నుంచి 2 గంటలపాటు వ్యాయామం లేదా శారీరక శ్రమ చేయాలని అనుకునేవారు ఆ పని చేయడానికి 1 గంట ముందు బ్రౌన్ రైస్ తినవచ్చు. దీంతో శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. చురుగ్గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట ఉండవు. ఇలా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## ఫూల్ మఖనాలు అందించే లాభాలు

# అన్నీ ఇన్నీ కావు.. ఎలా తినాలంటే..?



చూసేందుకు తెలుపు రంగులో పైన నల్లని మచ్చలను కలిగి ఉండే తామర విత్తనాలను మీరు గమనించే ఉంటారు. సూపర్ మార్కెట్లలో సరుకులను ఉంచే చోట ఇవి కనిపిస్తాయి. వీటినే ఫూల్ మఖనా అని కూడా పిలుస్తారు. చాలా మందికి ఈ విత్తనాల గురించి అసలు తెలిసి కూడా ఉండదు. తామర విత్తనాలతో వీటిని తయారు చేస్తారు. వీటనే ఫాక్స్ నట్స్ లేదా లోటస్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. భారత్‌తోపాటు ఆసియా దేశాల వాసులు ఈ విత్తనాలను అధికంగా వాడుతుంటారు. అయితే ఈ విత్తనాలను చాలా మంది చూసే ఉంటారు. కానీ వీటి గురించి, ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి, వీటిని ఎలా తినాలి.. అన్న వివరాలు చాలా మందికి తెలియవు. పోషకాహార నిపుణులు ఇవే వివరాలను తెలియజేస్తున్నారు. వీటి గురించిన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యానికి..**

ఫూల్ మఖనాలలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, పిండి పదార్థాలు, ఫైబర్, మెగ్నిషియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లను కూడా కలిగి ఉంటాయి. కనుక ఫూల్ మఖనాలను తింటే మనకు పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఈ విత్తనాల్లో మెగ్నిషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి హృదయ సంబంధిత వ్యవస్థకు మేలు చేస్తాయి. గుండె కొట్టుకునే వేగాన్ని నియంత్రిస్తాయి. బీపీని అదుపులో ఉంచుతాయి. పొటాషియం వల్ల శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు చాలా నెమ్మదిగా గ్లూకోజ్ గా మారి రక్తంలో కలుస్తాయి. దీంతో ఆహారం తిన్న తరువాత షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఫూల్ మఖనాలు తక్కువ క్యాలరీలను, అధిక మొత్తంలో ఫైబర్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారాన్ని తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఫూల్ మఖనాలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది.

**ఎలా తినాలి..?**

ఫూల్ మఖనాలు జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు చేస్తాయి. మలబద్ధకాన్ని, అజీర్తిని తగ్గిస్తాయి. ఈ విత్తనాలను తింటే కిడ్నీలకు మేలు జరుగుతుంది. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉండదు. ఫూల్ మఖనాలలో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా ఈ విత్తనాలను తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఇక వీటిని పెనంపై కాస్త వేయించి నేరుగా అలాగే తినవచ్చు. లేదా కాస్త నెయ్యి, ఉప్పు, మిరియాల పొడి లేదా కారం, చాట్ మసాలా వంటివి వేసి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే బెల్లం లేదా పాలతోనూ కలిపి తీసుకోవచ్చు. ఫూల్ మఖనాలతో కూరలు కూడా చేసుకోవచ్చు. చపాతీలతో తింటే ఎంతో రుచిగా ఉంటాయి. ఇలా వీటితో ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

## సెప్టెంబరు 7న చంద్ర గ్రహణం...

# టీటీడీ కీలక ప్రకటన

**తిరుపతి :** తిరుమల వెళ్లే శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. సెప్టెంబరు 7న చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయాన్ని దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. భక్తులు ఈ మార్పులను గమనించి తమ యాత్రను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

వివరాల్లోకి వెళితే, సెప్టెంబరు 7న రాత్రి 9:50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై, అర్ధరాత్రి 1:31 (సెప్టెంబరు 8 ) గంటలకు ముగుస్తుంది. ఆలయ సంప్రదాయం ప్రకారం, గ్రహణానికి ఆరు గంటల ముందుగా ఆలయ తలుపులను మూసివేస్తారు. తిరిగి సెప్టెంబరు 8న ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరుస్తారు.

అనంతరం ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన వంటి సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. ఆ తర్వాత ఉదయం 6 గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. గ్రహణం కారణంగా సెప్టెంబరు 7న నిర్వహించే ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి అన్నప్రసాద వితరణను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తారు. తిరిగి సెప్టెంబరు 8వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి అన్నప్రసాద వితరణ యథావిధిగా కొనసాగుతుంది. అన్నప్రసాద వితరణ నిలిచిపోనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెప్టెంబరు 7వ తేదీ సాయంత్రం నుంచి సుమారు 30,000 పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయం ఎదురుగా ఉన్న వైభోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లతో పాటు శ్రీవారి సేవా సదన్ వద్ద ఈ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని వారు వివరించారు.

## తెలంగాణకు హెచ్చరిక...

# నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కొన్ని జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ ఉదయం వాయవ్య బంగాళాఖాతం, ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. ఇది రానున్న రెండ్రోజుల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలో మంగళ, బుధవారాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తాయని అంచనా వేశారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తూర్పు తెలంగాణలోని జిల్లాల్లో కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

ఇక రేపు ఖమ్మం, కొమురంభీం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని తెలిపింది. వీటితో పాటు ఆదిలాబాద్, హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన నివేదికలో స్పష్టం చేసింది.

# విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళుతున్నారా?.. ఇకపై ఈ రూల్స్ పాటించాల్సిందే!

**విజయవాడ :** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం ఆలయ అధికారులు కీలక నిబంధనలు జారీ చేశారు. ఆలయ పవిత్రతను కాపాడే లక్ష్యంతో సెప్టెంబర్ 27వ తేదీ నుంచి భక్తులకు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ అమలు చేయనున్నట్లు, అలాగే ఆలయంలోకి సెల్‌ఫోన్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వీకే శీనా నాయక్ అధికారికంగా వెల్లడించారు. ఇటీవల కొందరు భక్తులు అసభ్యకరమైన దుస్తులతో ఆలయానికి వస్తున్నారని, మరికొందరు ఆలయ ప్రాంగణంలో వీడియోలు చిత్రీకరించి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆలయ అధికారుల దృష్టికి వచ్చింది. ఇలాంటి చర్యలు ఆలయ సంప్రదాయాలకు భంగం కలిగిస్తున్నాయని భావించిన యాజమాన్యం, కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సంప్రదాయ వస్త్రధారణలో లేని భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి కూడా వర్తిస్తాయి. విధుల్లో ఉండే ఉద్యోగులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించడంతో పాటు తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులను (ఐడీ కార్డులు) ధరించాలని ఆదేశించారు. ఇకపై ప్రోటోకాల్ దర్శనానికి వచ్చే ప్రముఖులు కూడా తమ సెల్‌ఫోన్లను ఆలయ కార్యాలయంలో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. స్కానింగ్ పాయింట్లు, టికెట్ కౌంటర్ల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయనున్నట్లు పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు: పాకిస్థాన్‌కు సీడీఎస్ పరోక్ష హెచ్చరిక

"ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు, అది ఇప్పటికీ కొనసాగుతోంది" అని త్రివిధ దళాధిపతి (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, అయితే దానిని బలహీనతగా పొరబడకూడదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌలో ఆర్మీ వార్ కాలేజీలో మంగళవారం ప్రారంభమైన 'రణ్ సంవాద్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ఆపరేషన్ పేరును ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, "భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపే నిలబడుతుంది. మేము శాంతిని ప్రేమించే వాళ్ళం. అయితే దానిని ఆసరాగా చేసుకుని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదు" అని అన్నారు. గతంలో జరిగిన యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు.

భవిష్యత్తులో యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన విశ్లేషించారు. దీనిని ప్రభావితం చేసే నాలుగు ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. "రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చిన్నపాటి యుద్ధాలను ఉపయోగించే ధోరణి దేశాల మధ్య పెరిగింది. యుద్ధం, శాంతి మధ్య తేడా చెరిగిపోతోంది. ఒకప్పుడు యుద్ధాలు భూభాగం కోసం జరిగితే, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారు. గతంలో శత్రువులకు కలిగించిన నష్టం ఆధారంగా విజయాన్ని అంచనా వేసేవారు. కానీ ఇప్పుడు, ఆపరేషన్ల వేగం, కచ్చితత్వంతో కూడిన దాడులు విజయాన్ని నిర్ధారిస్తున్నాయి" అని ఆయన తెలిపారు.

'వికసిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశం 'సశస్త్ర', 'సురక్షిత్', 'ఆత్మనిర్భర్'గా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కేవలం సాంకేతికతలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలో కూడా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాయు, జల, భూతల మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు జరిగే ఈ 'రణ్ సంవాద్' సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించనున్నారు.

# వినాయక చవితి" పూజా విధానం



విఘ్నాలను తొలగించే గణనాథుడి జన్మదినమే వినాయక చవితి. ఏటా భాద్రపద మాసం శుక్ల పక్షం చవితి తిథి రోజున దేశవ్యాప్తంగా ప్రజలంతా ఈ పండగను అంగరంగ వైభవంగా జరుపుకొంటారు. దాని ప్రకారమే ఈ సంవత్సరం ఆగస్టు 27, బుధవారం రోజు గణేశ్ చతుర్థి వస్తుంది. మరి, ఈ సందర్భంగా వినాయక చవితి రోజు పూజ ఎలా నిర్వహిస్తే సంవత్సరం మొత్తం విఘ్నేశ్వరుడి అనుగ్రహం లభిస్తుంది? ఎలాంటి నైవేద్యాలు సమర్పించాలి? పఠించాల్సిన మంత్రాలు ఏంటో ప్రముఖ జ్యోతిష్య నిపుణులు మాచిరాజు కిరణ్ కుమార్ ఈ విధంగా వివరిస్తున్నారు.

పూజకు కావాల్సినవి : పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అగరవత్తులు, తమలపాకులు, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, తోరం, కుందులు(ప్రమిదలు), నెయ్యి, నూనె, వత్తులు, 21 రకాల పత్రి, నైవేద్యాలు.

వినాయకచవితి సందర్భంగా తెల్లవారు జామునే లేచి ఇంటిని, పూజగదిని శుభ్ర పరుచుకోవాలి. తర్వాత తలస్నానమాచరించి కొత్త బట్టలు ధరించాలి. ఆపై ఇంటిని, పూజా మందిరాన్ని పసుపు, కుంకుమ, తోరణాలతో సుందరంగా అలంకరించాలి.

అనంతరం గణనాథుడి విగ్రహాన్ని పూజామందిరంలోగానీ, తూర్పు, ఉత్తరం, ఈశాన్య భాగాలలో ఏర్పాటు చేసుకోవాలి. ఓ పళ్లెం లేదా క్లాత్ మీద బియ్యం పోసి వాటిపై తమలపాకులు పెట్టుకోవాలి. తదుపరి కలశాన్ని ఏర్పాటు చేసుకొని అగరువత్తులు వెలిగించి, దీపారాధన చేసుకోవాలి.

దీపారాధన అనేది వినాయకుడి విగ్రహం ముందు వెండి ప్రమిదలో కొబ్బరి నూనె పోసి ఐదు వత్తులను విడిగా వేసి దీపం పెట్టాలి. ఇంకా మీ వీలును బట్టి జిల్లేడు వత్తులతో దీపం పెడితే స్వామి అనుగ్రహంతో సంవత్సరం మొత్తం అత్యంత శుభ ఫలితాలు పొందవచ్చంటున్నారు.ముఖ్యంగా గరిక పోచలతో పూజ చేసేటప్పుడు ఒక్కొక్కటిగా కాకుండా జంట గరిక పోచలను పెడుతూ పూజ చేయాలి. వాటిల్లో ఒకటి సిద్ధి, మరొకటి బుద్ధిగా భావిస్తూ గరిక పోచల జంటతో విఘ్నేశ్వరుడిని ఆరాధించడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు మాచిరాజు కిరణ్ కుమార్.

వినాయక చవితి రోజు 21 రకాల పత్రాలతో గణపతికి పూజ చేస్తాం. అయితే, నేటి రోజుల్లో అవన్నీ దొరక్కపోవచ్చు. అలాంటి సందర్భాల్లో జంట గరిక పోచలను సమర్పిస్తూ గణపయ్యను ఆరాధించినా 21 రకాల పత్రాలతో పూజించిన ఫలితం పొందవచ్చంటున్నారు జ్యోతిష్యులు.

అలాగే, గణేశుడికి ఎరుపు రంగు పుష్పాలంటే చాలా ఇష్టం. కాబట్టి ఎర్ర మందారం, ఎర్ర గులాబీ వంటి పూలతో పూజిస్తూ గణపతి అష్టోత్తరం చదువుకోవాలి.

గణపయ్య పూజకు అన్ని సిద్ధమేనా? ఒకసారి ఈ లిస్ట్‌ను చెక్ చేసుకోండి మరి!

**నైవేద్యంగా ఏం పెట్టాలంటే?**

గణేశ్ చతుర్థి రోజు అందరూ ఉండ్రాళ్ల పాయసం సమర్పిస్తుంటారు. దానితో పాటుగా ఆయనకు ఇష్టమైన ఎరుపు రంగులో ఉన్నటువంటి పండ్లను నైవేద్యంగా పెట్టండి. అలాగే, ఈ ఏడాది వినాయక చవితి బుధవారం వచ్చింది కనుక ఆకుపచ్చ రంగులో ఉన్న పళ్లను నైవేద్యంగా సమర్పించండి. ఇలా చేయడం ద్వారా ఈ సంవత్సరం విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ఏడాదంతా సమస్త శుభాలు కలుగుతాయంటున్నారు.

జపించాల్సిన మంత్రాలు :

వినాయక చవితి సందర్భంగా సంవత్సరం మొత్తం పనుల్లో ఆటంకాలు కలగకుండా ఉండాలంటే అందరూ వరసిద్ధి వినాయక వ్రత కల్పాన్ని ఆచరించిన తర్వాత "వక్రతుండాయ హూం" అనే మంత్రాన్ని 21 సార్లు చదువుకోవాలి.

అలాగే, మనసులోని కోరికలు త్వరగా నెరవేరాలంటే "గం క్షిప్రప్రసాదనాయ నమః" అనే మంత్రాన్ని 21 సార్లు జపించడం ద్వారా మంచి ఫలితం ఉ ంటుందంటున్నారు.

కొంతమంది తెలియక వినాయక చవితి రోజు చంద్రుడిని చూస్తుంటారు. అయితే, తెలియక పొరపాటున చంద్రుడిని చూసినా కూడా సంవత్సరం మొత్తం మీపై నిందలు రాకుండా ఉండాలంటే పూజ పూర్తయిన తర్వాత ఇలా చేయాలంటున్నారు. అదేంటంటే, పూజా అక్షింతలు శిరస్సుపై చల్లుకుంటూ "సింహః ప్రసేనమ వధీః సింహ జాంబవతాహతః సుకుమారక మారోధీః తవహ్యేషా శ్యమంతకః" అనే శ్లోకాన్ని చదువుకోవాలి.

ఈ శక్తివంతమైన శ్లోకాన్ని పఠించి కథా అక్షింతలు శిరస్సుపై చల్లుకుంటే సంవత్సరం మొత్తం కూడా బాగుంటుందంటున్నారు ప్రముఖ జ్యోతిష్య నిపుణులు మాచిరాజు కిరణ్ కుమార్.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

**వినాయకుని దండకము**

శ్రీ పార్వతీపుత్ర లోకత్రయీస్తోత్ర, సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్త్రా మహాకాయ, కాత్యాయనీనాథ సంజాత స్వామీ శివా సిద్ధివిఘ్నేశ, నీ పాదపద్మంబులన్, నీదు కంఠంబు నీబొజ్జ నీమోము నీ మౌళి బాలేందు ఖండంబు నీనాల్గు హస్తంబులు న్నీ కరాళంబు నీ పెద్ద వక్తంబు దంతంబు నీ పాద హస్తంబు లంబోదరంబున్
సదామూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని తొండంబు నీ గుజ్జు రూపంబు
నీ శూర్పకర్ణంబు నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి
మ్రొక్కంగ శ్రీగంధమున్ గుంకుమం బక్షతల్ జాజులున్ చంపకంబుల్ తగన్
నీ మొల్లలు న్మంచి చేమంతులున్ తెల్ల గన్నేరులున్ మంకెనల్ పొన్నలున్
పువ్వులున్మంచి దూర్వంబుళం దెచ్చి శాస్త్రో క్తరీతిన్ సమర్పించి పూజించి
సాష్టాంగమున్ జేసి విఘ్నేశ్వరా టెం కాయ పొన్నంటి పండ్లున్ మరిస్మంచివౌ
ఇక్షుఖండంబులన్ రేగుబండ్లప్పడాల్ వడల్ నేతి బూరెల్ మరిన్ గోధుమప్పంబుల్
న్వడల్ పున్గులన్ గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్ను
బాలజ్యమున్నాను బియ్యంబు చామ్రం బు బిల్వంబు కుడుముల్ వడపప్పు
పానకంబున్ మేల్ బంగరున్ బళ్ళెమందుంచి నైవేద్యనర్పించి నీరాజనంబున్
నమస్కారముల్లేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్యదైవంబులన్ ప్రార్థన
ల్చేయుటల్ కాంచనం బోల్లకే యున్మడా గోరుచందంబు గాదే! మహాదేవ యో
భక్తమందార యో సుందరకార యో భాగ్య గంభిర యో దేవచూడామణీ లోక రకామణి
బంధు చింతామణి స్వామి నిన్నెంచ నేనంత నీ దాస దాసాది దాసుండ శ్రీ దొంత
రాజాన్వయుండ రామాభిధానుండ నన్నిప్పుడు చేపట్టి సుశ్రేయునిం జేసి
శ్రీమంతుగన్ జూచి హృత్పద్మ సింహాసనారూఢతన్ నిల్చి కాపాడుటే కాదయ నిన్
గొల్చి ప్రార్థించు. భాక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్ విద్యయున్ పాడియున్ పుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్ గల్లగా జేసి పోషించు మంటిన్
గృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీగణేశా నమస్తే నమస్తే నమః

ఓం ప్రాణాయస్వాహ.. ఓం అపానాయస్వాహా
ఓం వ్యానాయస్వాహా.. ఓం ఉదానాయస్వాహా
ఓం సమానాయ స్వాహా..
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ( అని నీళ్ళు వదలాలి.)
అమృతాపిధానమసి.. ఉత్తరాపోశనం సమర్పయామి..
హస్తౌ ప్రక్షాళయామి.. పాదౌ ప్రక్షాళయామి..
ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి అంటూ నీళ్ళుచల్లాలి

అథ అంగపూజ..
గణేశాయ నమః పాదౌ పూజుయామి
ఏకదంతాయ నమః గుల్ఫౌ పూజయామి
శూర్పకర్ణాయ నమః జ ా న ు నీ పూజయామి
విఘ్నరాజాయ నమఃబీ జంఘౌ పూజయామి
అఖువాహనాయ న వ ు బీ ఊరూం పూజయామి
హేరంబాయ నమః కటిం పూజయామి
లంబోదరాయ నమః ఉదరం పూజయామి
గణనాథాయ నమః నాభిం పూజయామి
గణేశాయ నమః హృదయం పూజయామి
స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి
స్కందాగ్రజాయ నమః స్కందౌ పూజయామి
పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి
గజవక్త్రాయ నమః వక్త్రం పూజయామి
విఘ్నహంత్రే నమః నేత్ర పూజయామి
శూర్ప కర్ణాయ నమః కర్ణౌ పూజయామి
ఫాలచంద్రాయ నమః లలాటం పూజయామి
సర్వేశ్వరాయ నమః శిరః పూజయామి
విఘ్నరాజాయ నమః సర్వాణ్యంగాని పూజయామి
అథ ఏకవింశతి పత్ర పూజ
(ఒక్కొక్క నామం చదువుతూ పత్రాలతో స్వామిని పూజించాలి)
ఓం సుముఖాయ నమః మాచీ పత్రం పూజయామి
ఓం గణాధిపాయ నమః బృహతీ పత్రం పూజయామి(వాకుడు)
ఓం ఉమాపుత్రాయ నమః బిల్వ పత్రం పూజయామి (మారేడు)
ఓం గజాననాయ నమః దుర్వాయుగ్మం పూజయామి (గరికె)
ఓం హరసూనవే నమః దత్తూర పత్రం పూజయామి (ఉమ్మెత్త)
ఓం లంబోదరాయ నమః బదరీ పత్రం పూజయామి (రేగు)
ఓం గుహాగ్రజాయ నమః అపామార్గ పత్రం పూజయామి (ఉత్తరేణి)
ఓం గజకర్ణాయ నమః వట పత్రం పూజయామి (మర్రి)
ఓం ఏకదంతాయ నమః చూత పత్రం పూజయామి (మామిడి)
ఓం వికటాయ నమః కరవీర పత్రం పూజయామి (గన్నేరు)
ఓం భిన్నదంతాయ నమఃవిష్ణు క్రాంత పత్రం పూజయామి
ఓం వటవే నమః దాడిమీ పత్రం పూజయామి (దానిమ్మ)
ఓం సర్వేశ్వరాయ నమః దేవదారు పత్రం పూజయామి
ఓం ఫాల చంద్రాయ నమః మరువకపత్రం పూజయామి (మరువం)
ఓం హేరంబాయ నమః సింధూవార పత్రం పూజయామి (వావిలి)
ఓం శూర్పకర్ణాయ నమః జాజీపత్రం పూజయామి
ఓం సురాగ్రజాయ నమః గండకీపత్రం పూజయామి
ఓం ఇభ వక్త్రాయ నమః శమీపత్రం పూజయామి (జమ్మి)
ఓం వినాయకాయ నమః అశ్వత్థ పత్రం పూజయామి (రావి)
ఓం సురసేవితాయ నమః అర్జునపత్రం పూజయామి(మద్ది)
ఓం కపిలాయ నమః అర్కపత్రం పూజయామి (తెల్లజిల్లేడు)
ఓం శ్రీ గణేశ్వరాయ నమః ఏకవింశతిపత్రాణి పూజయామి

**వినాయక కలశ పూజ**

ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం, శ్రీవిఘ్నేశ్వర పూజాం కరిష్యే. అని చెప్పి అక్షతలు నీళ్ళు వదలాలి.
కలశానికి గంధం, కుంకుమతో బొట్టుపెట్టి కలశంలో గంధం, పువ్వులు, అక్షతలు వేయాలి.
దేవతీర్థాద్యావాహనముజి
కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్ర నమాశ్రితః
మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః
కుక్షౌతుసాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరాః
రుగ్వేదోథయజుర్వేదః సామవేదోహ్యథర్వణ:
అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః
కలశంలోని నీటిని తమలపాకుతో కలుపుతూ %ా
%గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు !! కావేరీ తుంగభద్రాచ కృష్ణవేణీచ గౌతమి భాగీరధీ తివిఖ్యాతాః పంచగంగా ప్రకీర్తితాః కలశోదకేన దేవం పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య
ఏవమాత్మానంచ సంప్రోక్ష్య
తమలపాకుతో కలశంలోని నీటిని పూజాద్రవ్యాల మీదా, దేవుడిమీద, తమమీద కొద్దిగా చిలకరించుకోవాలి.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమోనమః
ప్రాణప్రతిష్టాపన ముహూర్తః సుముహూర్తోస్తు..

అని గణపతి విగ్రహంపై అక్షతలు వేయాలి.
స్థిరోభవ వరదోభవ సుముఖోభవ సుప్రసన్నోభవ స్థిరాసనం కురు అని అక్షితలు వేసి నమస్కారం చేయాలి.

పువ్వులు రెండు చేతుల్లోకి తీసుకుని..
గణానాంత్వా గణపతిగ్గ్ హవామహే, కవిం క వీనామ్ ఉ పమశ్రవస్తవమ్!
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనః శృణ్వన్నూతిభిస్సీద సాధనం!!

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి.
ఆవాహయామి ఆసనం సమర్పయామి నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి
పాదయో: పాద్యం సమర్పయామి..
హస్తయో: ఆర్ఘ్యం సమర్పయామి
ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి
ఉపచారిక స్నానం.. కొబ్బరికాయ కొట్టి ఆ నీళు ్ళ కొద్దిగా గణపతిమీద చల్లాలి.
శ్రీ మహాగణాధిపతయే నమః స్నానం సమర్పయామి
స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి
శ్రీ మహా గణాధిపతయే నమః వస్త్రం సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః య ు జ్ఞో ప వీ త ం సమర్పయామి,
శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీగంధాన్ ధారయామి,
శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పై: పూజయామి
శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళ పత్రపుష్పాక్షతాన్ సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః ధూపమాఘ్రాపయామి
(ధూపం చూపించాలి)
శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి
(దీపం చూపించాలి)
ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనం సమర్పయామి
(హారతి ఇచ్చి కళ్ళకు అద్దుకోవాలి)
తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతి: ప్రచోదయాత్
శ్రీ మహాగణాధిపతయే నమః మంత్రపుష్పం సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః ఛత్రమచ్ఛాదయామి
చామరం వీచయామి.. నృత్యం దర్శయామి
గీతామాశ్రావయామి.. వాద్యం ఘోషయామి ..
అశ్వానారోహయామి .. గజానారోహయామి ..
శకటానారోహయామి .. ఆందోళికానారోహయామి ..
అని అక్షితలు వేయాలి

సమస్త రాజోపచార శక్త్యోపచార భక్త్యోపచార పూజాన్ సమర్పయామి %ా
%అని నీళ్ళు అక్షితలు పళ్ళెంలో వదలాలి.
శ్రీ మహాగణపతి దేవతా సుప్రీత సుప్రసన్నోవరదో భూత్వా వరదో భవతు ఏతత్ఫలం పరమేశ్వరార్పణమస్తు. ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్త్వితి భవంతో బ్రువంతు ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు.
మహాగణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి
పసుపు గణపతి పూజాక్షతలు శిరసున ధరించాలి.
శ్రీమహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి
శోభనార్థే క్షేమాయ పునరాగమనాయచ .. అని అక్షతలు వేసి నమస్కారం చేయాలి. ఇక్కడికి హరిద్రా గణపతి లేదా మహాగణపతి పూజ పూర్తయింది.
వరసిద్ధి వినాయకవ్రత ప్రారంభం..
ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినే నమ: ప్రాణప్రతిష్టాపన ముహూర్త సుముహూర్తోస్తు అని మట్టిగణపతి విగ్రహం దగ్గర అక్షతలు వేయాలి.
స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకం
తావత్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు!!
స్థిరోభవ వరదోభవ ప్రసీద ప్రసీద
(అని వినాయకుడి విగ్రహం దగ్గర అక్షతలు, పూలు వేసి నమస్కరించాలి)
ఆసనం..
మౌక్త్రికై: పుష్యరాగైశ్చ నానార్త్నైట్కర్విరాజితం
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినేనమః
ఆసనం సమర్పయామి (అక్షతలు లేదా పూలు వేయాలి)
అర్ఘ్యం..
గౌరీపుత్ర నమస్తేస్తు శంకర ప్రియనందన
గృహాణార్ఘ్యం మయాదత్తం గన్ధపుష్పాక్షతైర్యుతమ్
ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినేనమః
అర్ఘ్యం సమర్పయామి (తమలపాకుతో స్వామిపైన నీళ్ళు చల్లాలి)
పాద్యం..
గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక
భక్తాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
పాద్యం సమర్పయామి (మళ్ళీ కొంచెం నీటిని స్వామికి చూపించి స్వామి పాదాల ముందుంచాలి)
ఆచమనీయం ..
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత
గృహాణాచమనందేవా తుభ్యందత్తం మయా ప్రభో
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
ఆచమనీయం సమర్పయామి (కొంచెం నీటిని స్వామిపై చల్లాలి)
మధుపర్కం..
దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితమ్
మధుపర్కం గృహాణేదం గజవక్త్రం నమోస్తుతే
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
మధుపర్కం సమర్పయామి

(పత్తి లేదా దూది)తో చేసిన పెద్ద వత్తికి మధ్యమధ్యలో పసుపు, కుంకుమ పూసి స్వామివారికి సమర్పించాలి)
స్నానం%ా
%పంచామృతైర్దేవ గృహాన గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత
పంచామృత స్నానం సమర్పయామి
(తేనె, పెరుగు, నెయ్యి, పాలు, చెరుకురసం కలిపి స్వామి విగ్రహంపై చల్లాలి. కొబ్బరి కాయ కొట్టి ఆ నీటిని స్వామివారిపై చల్లాలి)

గంగాది సర్వతీర్థేభ్యః అహృతైరమలైర్జలై:
స్నానం కురుష్వభగవన్ ఉమాపుత్ర నమోస్తుతే
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
శుద్ధోదక స్నానం సమర్పయామి (కొంచెం నీటిని స్వామిపై చల్లాలి)
వస్త్రం..
రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యంచ మంగళం
శుభప్రద గృహాణత్వం లమ్బోదర హరాత్మజ
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
వస్త్రయుగ్మం సమర్పయామి (నూతన వస్త్రం లేదా పత్తికి పసుపు, కుంకుమ రాసి దాన్నే వస్త్రంగా సమర్పించాలి)
యజ్ఞోపవీతం..
రాజితం బ్రహ్మసూత్రంచ కాంచనం చోత్తరీయకం
గృహాన దేవా సర్వజ్ఞ భక్తానామిష్టదాయక
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
యజ్ఞోపవీతం సమర్పయామి (దూదితో చేసిన పెద్ద వత్తికి మధ్యమధ్యలో పసుపు, కుంకుమ పూసి స్వామివారికి సమర్పించాలి)
గంధం..
చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం సురశ్రేష్ట ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
గంధం సమర్పయామి (గంధం స్వామిపై చిలకరించాలి
అక్షతలు..
అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాం స్తండులాన్ శుభాన్
గృహాన పరమానంద శంభుపుత్ర నమోస్తుతే
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః
అక్షతాన్ సమర్పయామి (కొ న్ని అక్షతలు వేయాలి)
పుష్పాలు..
సుగన్ధాని చ పుష్పాణి జాతీకుంద ముఖాచి చ
ఏకవింశతి పత్రాణి, సంగృహాణ నమోస్తుతే
ఓం వరసిద్ధివినాయకస్వామినే నమః
పుష్పాణి సమర్పయామి (స్వామిని పూలతో అలంకరించాలి, పూజించాలి)
సింధూరం..
ఉద్యద్భాస్కర సంకాశం సంధ్యా వదబుణంప్రభో !
వీరాలంకరణం దివ్యం సింధూరం ప్రతిగృహ్యతాం !!
వరసిద్ధి వినాయకాయ, సింధూర భూషణం సమర్పయామి
మాల్యం..
మాల్యాదీని సుగంధాని మాలత్యా దీనివై ప్రభో!
మాయాహృతాని పుష్పాణి ప్రతిగృహ్లీష్వ శాంకర !!
వరసిద్ధి వినాయకాయ, పుష్పమాల్యాని సమర్పయామి.
నైవేద్యం..
ఓం భూర్భువస్సువః తత్సవితువరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
సత్యం త్వర్తేన పరిషించామి
(అని నైవేద్యం చుట్టూ నీళ్ళు తిప్పాలి.)

అమృతమస్తు అని పసుపు గణపతి దగ్గర నీళ్ళు వదలాలి.
అమృతోపస్తరణమసి అని నైవేద్యంపైన నీళ్ళు చల్లి..
శ్రీ మహాగణాధిపతయే నమః నారికేళ సహిత కదళీఫల సహిత గుడోపహారం నివేదయామి అంటూ అయిదుసార్లు నైవేద్యాన్ని స్వామికి చేత్తో చూపించాలి.

షోడశోపచార పూజ..
భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం
విఘ్నాంధకార భాస్వంతం విఘ్నరాజమాహం భజే!
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్!!
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్!!

ధ్యానం..
ధ్యాయే ద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం
చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితమ్!!!
ఓం శ్రీ వరసిద్ధివినాయక స్వామినే నమః
ధ్యాయామి ధ్యానం సమర్పయామి

ఆవాహనం..
అత్రాగచ్ఛ జగద్వన్ద్య సురరాజార్చితేశ్వర
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భసముద్భవ
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః ఆవాహయామి (అక్షతలు వేయాలి)
వినాయక చవితి పండుగ రోజు శ్రీవినాయక అష్టోత్తర శతనామావళి అంటే వినాయకుడి 108 నామాలు చదువుతూ.. గణపతి స్వామి వారిని పూలతో గానీ, అక్షతలతో గానీ పూజించాలి. ఒకరు నామాలు చదువుతుండగా.. మిగిలిన వారు చేతిలో అక్షతలు పెట్టుకుని ఓం అనుకుంటూ పూజ ఆచరిస్తే విఘ్నాలు తొలగి తలపెట్టిన కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని పండితులు చెబుతారు. ఇప్పుడు గణేష్ 108 నామాలు ఏంటో తెలుసుకుందాం..
వినాయక అష్టోత్తరం 1-9
వినాయక అష్టోత్తరం 1-9
ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సన్ముఖాయ నమః
ఓం కృతినే నమః
వినాయక అష్టోత్తరం 10-18
వినాయక అష్టోత్తరం 10-18
ఓం జ్ఞానదీపాయ నమః
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిభిదే నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహన్మాన్యాయ నమః
ఓం మృడాత్మజాయ నమః

సత్యమేవ జయతే

ఆదివారం 24 ఆగస్టు 2025

## నస్తీపూర్ లో ఉచిత వైద్య శిబిరం





సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో సీయోను గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆశ్రమం అండ్ హ్యాండ్ ఆఫ్ హెూమ్ సంస్థ ద్వారా పాస్టర్ ఆంద్రు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ జితేందర్ రెడ్డి, డాక్టర్ భరత్ గ్రామస్తులకు బిపి షుగర్ రక్త పరీక్షలు కంటి పరీక్షలు ఈసీజీ ఎక్రే మొదలగు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 300 మందికి వైద్యం అందించడం జరిగింది అన్నారు. ఇందులో 50 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అవసరమైన వారిని కార్పొరేట్ ఆసుపత్రికి రిఫర్ చేయడమే గాక ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి పాస్టర్ ఆంద్రు, పాస్టర్ అమ్మ శారా, గ్రామస్తులు లక్ష్మణ్, వరిగుంతం కృష్ణ, రామకృష్ణ, ప్రసాద్, శివాజీ, శీను, రాములు, చర్చి సభ్యులు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి







సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ మున్సిపల్ లోని 6 వ వార్డు వెంకటాపూర్ తండాకు సంబందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రోసోడింగ్స్ కాపీలను తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్య అతిథులు వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ ఎన్. కిషన్ నాయక్ హాజరై లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత్ రెడ్డి, పరశురాం నాయక్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, నరేందర్ నాయక్, రమేష్ నాయక్, సందీప్, కిషోర్, సలీం, వినోద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం... -టీ ఉమా రామ్మోహన్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. పరిగి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నివాసంలో వారి సతీమణి టి ఉమా రామ్మోహన్ రెడ్డి ఉచిత మట్టి వినాయకుల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు..ఈ రాబోయే వినాయక చవితి సందర్భంగా అందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని ఆ వినాయకుని ఆశీర్వాదంతో పరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని తెలిపారు...

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### - నేటివ్ ఇండియాన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్



సంగారెడ్డి : రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను గణాధిపతి శ్రీ వినాయకుడు తొలగించాలని నేటివ్ ఇండియాన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ ప్రార్థించారు. - పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనందరం ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజిద్దామని నేటివ్ ఇండియాన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

- మట్టి వినాయకుడిని పూజించడం పర్యావరణంకు మేలుచేయడంతో పాటు అది మన సంస్కృతి అని చెప్పారు.
- రాష్ట్రంలోని ప్రతి మండపంలోను మట్టి వినాయకులను పెట్టి పూజించి మన పురాతన సంస్కృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందామని నేటివ్ ఇండియాన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ చెప్పారు.
- వినాయక మండప నిర్వహకులు అందరూ అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలు అన్ని పాటించి మత సామరస్యంతో సోదరాభావంతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ విజ్ఞప్తి చేసారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం







### వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ అన్నారు. మంగళవారం వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్ మందిరం దగ్గర ఏర్పాటు చేసిన గణపతి మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంజుల రమేష్ మాట్లాడుతూ.. పూర్వం మన పెద్దలు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించేవారని గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో కెమికల్స్ తో తయారు చేసిన రంగు విగ్రహాలను నిమజ్జనం చేయడం కారణంగా జల కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. కావున వికారాబాద్ పట్టణ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్తా, కార్యదర్శి యాష్కి సునీల్, వైస్ ప్రెసిడెంట్ రఘునందన్, కోశాధికారి దోమ శ్రీకాంత్, అదనపు కార్యదర్శి మ్యాడమ్ వేణుగోపాల్, మహిళా సంఘం అధ్యక్షురాలు మ్యాడమ్ లక్ష్మి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, పెండ్యాల రవికుమార్, చింతలూరు శ్రీనివాస్, సతీష్, విక్రమ్, బాదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా లో తమ విధులను బహిష్కరించిన జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు...




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...నిన్న కూకట్ పల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ ఈ సి మెంబర్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై కొంతమంది దుండగులు దాడికి చేశారు దానికి నిరసనగా మంగళవారం వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో తమవిధులను బహిస్కరించి నల్ల బైడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయవాదులు బార్ ప్రెసిడెంట్ బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ

న్యాయవాదు లపై రోజురోజుకు దాడులు పెరిగి పోతున్నాయని తప్పనిసరి న్యాయదుల రక్షణ చట్టం కావలసిన అవసరం ఎంతైనా ఉంది

రోజు రోజుకు న్యాయవాదులకు రక్షణ కరువైవుతున్నది న్యాయవాద రక్షణ చట్టం ఏర్పాటు చెయ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలన్నారు

అదేవిదంగా న్యాయవాదులు ఒక్కదాటిపై వచ్చింది న్యాయవాద రక్షణ చట్టం కొరకు కలసికట్టుగా కృషి చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు

న్యాయవాదులు ప్రతిఒక్కరు రక్షణ చట్టం కొరకై ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు..

ఈకార్యక్రమంలో జిల్లా భార్ సెక్రటరీ పోలీస్ వెంకట్ రెడ్డి న్యాయవాదులు కమల్ రెడ్డి లవకుమార్.గోవర్ధనరెడ్డి. గోపాలరెడ్డి. యాదవ్ రెడ్డి. సంపూర్ణనంద్.శంకరయ్య.తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మట్టి గణపతులను పంపిణి చేసిన కే యం. ప్రతాప్




సత్యమేవ జయతే,ఆగస్టు 26,కుత్బుల్లాపూర్ ప్రతినిధి:-వినాయక చవితి పండగ సందర్భంగా, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పాఠశాల మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి గణపతులను విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను నెలకొల్పాలన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీలొంకా ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి.....



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లాపరిగి మండలం కాళాపూర్ గ్రామంలోని శ్రీలొంకా ఆంజనేయ స్వామివారిని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దోమ మండలం బాస్పల్లి గ్రామ వాస్తవ్యులు నారాయణ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నారాయణ రెడ్డి గారి కుటుంబ సభ్యులు ఉమా రామ్మోహన్ రెడ్డి సన్మానించారు..

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మట్టి గణపతుల పంపిణీ...





సత్య మేవ జయతే.. వికారాబాద్ జిల్లా ప్రతినిధి .. :వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుధీర్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి లతో కలిసి అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా లో 12000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి "గణపతి విగ్రహాలను చెరువుల మట్టి తో తయారు చేసి చెరువు లోనే నిమజ్జనం చేద్దాం" పోస్టర్ ను విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలిఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిధార్థ, జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి.






సత్యమేవ జయతే/హత్నూర: వినాయక మండపాల వద్ద విద్యుత్ సరఫరా లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు

తీసుకోవాలని హత్నూర తహసిల్దార్ ఫర్వీన్ షేక్

అన్నారు. మంగళవారం హత్నూర రైతు వేదికలో గణేష్ ఉత్సవాల నేపథ్యం లో పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది కీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద నిర్వాహకులు విద్యుత్ మరియు తదితర జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద లైటింగ్. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు, గ్రామపంచాయతీ సెక్రెటరీలు. ఐకెపి సిబ్బంది ప్రతిరోజు వినాయక మండపాల వద్ద వెళ్లి పర్యవేక్షణ చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో , హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఎపిఎం రాజశేఖర్.ఎంపిడిఓ శంకర్.మరియు ఎంపిఓ యూసుఫ్ తో పాటు పలువురు ఉన్నారు.

## వినాయక చవితి ,మిలాద్ ఉన్ నబి పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి....

### సర్కిల్ ఇన్స్పెక్టర్ నయిమోద్దీన్..




సత్యమేవ జయతే - గుమ్మడిదల వినాయక చవితి మిలాద్ ఉన్ నబి పండుగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ సూచించారు గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వినాయక చవితి ,మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పీయూస్ కమిటీ సమావేశం నిర్వహించారుఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీ తహసిల్దార్ పరమేశం ఎంపీడీవో ఉమాదేవి విద్యుత్ అధికారి ఏడిఈ దుర్గాప్రసాద్ లు హాజరై ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్నగూడెం, కానుకంట, నల్లవలి,దోమడుగు,అన్నారం, అనంతరం, మంబాపూర్,కొత్తపల్లి, రాంరెడ్డి భావి, వీరారెడ్డి పల్లి, నాగిరెడ్డిగూడెం, గ్రామాలల్లోహొవినాయకహొమండపాల నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖ అధికారుల అవసరాలను మండపనిర్వాకులు సమాచారం ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రాష్ట్రంలో అక్కడక్కడ వినాయక భక్తులు వినాయకుని తీసుకు వస్తున్న సమయంలో జరిగిన అవాంఛనీయ ఘటనలను నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ ఆయా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పని చేయించుకోవాలన్నారు. విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాల కు ముందస్తుగా నీళ్లు ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు ఏదేమైనాప్పటికీ ప్రతి మండప నిర్వాహకులు మండపాల వద్ద ఎప్పుడు పహారా ఉండాలని నవరాత్రుల్లో వినాయకుని నిమజ్జనం దైవచింతన భక్తిశ్రద్ధలతో చేసుకోవాలన్నరు.కార్యక్రమంలో ఏఈ రవీందర్, ఎస్సై లక్ష్మి కాంత రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ దయాకర్ రావు, వీరభద్ర స్వామి ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి,హకాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కావాలి ఐలేష్,మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, నక్క వెంకటేష్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, మహమ్మద్ హుస్సేన్, ఫయాజ్ షరీఫ్, సాదిక్, పడమటి మహిపాల్ రెడ్డి, కార్యదర్శులు, రాములు,సంగీత, వివిధ గ్రామాల యువకులు పోలీస్ సిబ్బందిహమండపాల నిర్వహకులుహతదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో కుక్క కాటుకు ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు ఏర్పాట్లు చెయ్యాలి. పిచ్చి కుక్కలను ప్రభుత్వం నియంత్రించాలి. జంతువులకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాట్లు చెయ్యాలి... సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లాలో రోజు రోజుకు మున్సిపల్ పట్టణాలలో, గ్రామాలలో పిచ్చికుక్కల బెడద పెరుగుతున్నది. స్కూల్ విద్యార్థులు, మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో వందలాదిమంది కుక్కకాటుకు గురయ్యారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పిచ్చి కుక్కలను ప్రత్యేక కేంద్రాల కు తరలించాలని, కుక్క కాటుకు ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పిఎస్సీలలో మందులు ఏర్పాటు చేయాలని, సిపిఎం, కేవీపీస్, రైతు ప్రజా సంఘాలుగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. వికారాబాద్ జిల్లాలో పరిగి ఏరియాలో గతంలో 280 పైగా, వికారాబాద్ లో 100, తాండూర్ లో 153, కొడంగల్ లో 100కు పైగ కుక్క కాటుకు గురైనారు. జిల్లాలో రోజు రోజుకు పిచ్చి కుక్కల బెడద పెరుగుతున్నది. కుక్క కాటుకు గురైన పరిస్థితి అనేక%శీ% ఉన్నవి. జిల్లాలో అనేక ప్రభుత్వ ఆసుపత్రి లలో మందులు అందుబాటులో లేవు. ప్రభుత్వం అందుకు చర్యలు చేపట్టాలి. గ్రామ సింహాలను పిచ్చి కుక్కలను ప్రభుత్వం నియంత్రించాలి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్ అందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాట్లుకు చేయలుచేపట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, కేవీపీస్, జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, రైతు సంఘాల నాయకులు లాలయ్య ప్రవీణ్ కుమార్, కుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం... -టీ ఉమా రామ్మోహన్ రెడ్డి..



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. పరిగి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నివాసంలో వారి సతీమణి టి ఉమా రామ్మోహన్ రెడ్డి ఉచిత మట్టి వినాయకుల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు..ఈ రాబోయే వినాయక చవితి సందర్భంగా అందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని ఆ వినాయకుని ఆశీర్వాదంతో పరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని తెలిపారు...

## రైతులకు యూరియ సరఫరా చేయాలి.. సిపిఐ.. ఇందుర్వాటి గోపాల్ రెడ్డి....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... సిపిఐ ఆధ్వర్యంలో నిరసనకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను అందించాలని సీ.పీ.ఐ ఆదర్యంలో వికారాబాద్ ఏ న్ టీ చౌరస్థ లో నిరసన ధర్నా చేశారు తెలంగాణ రాష్ట్రము లో రైతులు యూరియ కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు వ్యవసాయా శాఖ సంబంధిత అధికారులు రైతుల విషయంలో నిర్లక్ష్యం వహించి రైతులను ఇబ్బందికి గురిచేస్తున్నారు పూర్తిగా వ్యవసాయా శాఖ అధికారుల మొద్దు నిద్రలో వుండి బాధ్యత లేకుండా వ్యవహారిస్తున్నరు ఎప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు సరిపడా యూరియాను ఇవ్వాలి ఈ కార్యక్రమంలో భిరయ్య నర్సింలు వెంకటయ్య పాండు జంగయ్య లక్ష్మి నీరజ జమ్మమా పద్మ తదితరులు పాల్గొన్నారు...

## రైతు పొలంలోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



సత్యమేవ జయతే-నవాబ్ పేట్ మండలం చౌదూరు గ్రామంలో యూరియా స్వయంగా చల్లిన ఎమ్మెల్యేరైతు సమస్యలపై ప్రత్యక్షంగా ఆరా తీశిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు నేడు నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా చౌదూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని రైతు పంట పొలానికి స్వయంగా వెళ్లి, యూరియా ఎరువును తానే స్వయంగా చల్లడం ద్వారా రైతులతో మమేకమయ్యారు.

ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితి, ఎరువుల లభ్యత, మార్కెట్ సౌకర్యాలు, భూగర్భ జలాల సమస్యలపై ఆరా తీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దశల వారీగా చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు.

## డయాలసిస్ రోగులకు అవగాహన సదస్సు



సత్యమేవ జయతే - షాద్ నగర్

షాద్ నగర్ : డయాలసిస్ చేసినప్పుడు శరీరం నుండి వ్యర్థాలు ఉప్పు మరియు అదనపు ద్రవ్యాన్ని శరీరంలో పేరుకు పోకుండా బయటకి పంపిస్తుందని అపెక్స్ డయాలసిస్ ఇంచార్జ్ రాజశేఖర్ తెలిపారు. షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు అపెక్స్ డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న రోగులకు అపెక్స్ సెంటర్ నిర్వహిస్తున్న ఇన్చార్జి రాజశేఖర్ డయాలసిస్ చికిత్స గురించి మాట్లాడుతూ...మానవుని శరీరంలోని కిడ్నీ విఫలమైనప్పుడు మరియు కిడ్నీ మీ శరీర అవసరాలకు చూసుకో లేనప్పుడు డయాలసిస్ అవసరం అవుతుంది. డయాలసిస్ చేయడం వలన అధిక సోడియం, పొటాషియం మొదలైన కొన్ని ఎలక్ట్రోలైట్లను సరైన స్థాయిలో నిర్వహించబడుతుందని రాజశేఖర్ తెలిపారు. షాద్నగర్ డయాలసిస్ సెంటర్లో ప్రతిరోజు 18 నుండి 20 మందికి డయాలసిస్ నిర్వహిస్తున్నామని, మొత్తం పేషెంట్లు 43 మంది ఉన్నారని, నెలలో 480 మందికి డయాలసిస్ నిర్వహిస్తున్నామని రాజశేఖర్ తెలియజేశారు. అందువలన షాద్నగర్ లోని పేషెంట్లు మన ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు నాగమణి , పద్మ మరియు నరేష్ టెక్నీషియన్ పాల్గొన్నారు...

# విశ్వమాత మదర్ థెరీసా..

**ప్రేమకు ప్రతిరూపం... దీనుల దేవత మదర్ థెరీసా..**

**సేవకు మారుపేరు, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరీసా..**

**సాక్షాత్తు మదర్ థెరిసా రూపాని ప్రతిబింబించిన విద్యార్థినిలు ...**

**మదర్ థెరీసా 115 వ జన్మదిన వేడుకలు నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం.**

**విద్యార్థిని విద్యార్థులతో కలిసి మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి..**





సత్య మేవ జయతే.. వికారాబాద్ జిల్లా ప్రతినిధి :.. మదర్ థెరిసాను ప్రపంచం మొత్తం విశ్వమాత గా భావిస్తారని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాడు దీనుల దేవత ప్రేమకు ప్రతిరూపమైన నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా 115 వ జన్మదిన వేడుకలను సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలో విద్యార్థినీ విద్యార్థుల పాఠశాల యాజమాన్యం సమక్షంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ శాంతి,సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. మదర్ థెరిసా దీనుల పాలిట దేవతగా నిలిచారని ఉషారాణి మదర్ థెరిసాను కొనియాడారు. జాతి, వైశ్యామ్యాలు లేకుండా దీనులకు అండగా నిలిచిన మాతృమూర్తి అని ఆమె అన్నారు. మనుషులలోనే దేవుడిని చూసిన వ్యక్తి మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. నిస్సహాయులకు నిరంతరం సహాయం అందించి విశ్వమాతగా నిలిచారని, ఆమె సేవలు చిరస్మరణీయమని ఉషారాణి అన్నారు. దేవుళ్లను పూజిస్తారు కొలుస్తారు కానీ వారి కళ్ళ ముందు బాధపడే అభాగ్యులు, నిరాశ్రయులు, అనాథలు, జబ్బుతో ఉన్న వారిని గురించి పట్టించుకునే వారు చాలా తక్కువగా ఉంటారని ఉషారాణి అన్నారు. ఆధ్యాత్మికత మనకు ఆత్మే పరమాత్మ అని బోధిస్తుందని భక్తితో కొలిచే భగవంతుడిని అంతట చూడగలగాలి అన్నారు. మానవసేవే మాధవ సేవ అని , సాటివారికి సహాయపడి మానవత్వం కలవారుగా నిరూపించుకున్న వారే మహనీయులవుతారని ఆమె అన్నారు. అలాంటి మహనీయుల జాబితాలలో ఒక గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. అభాగ్యుల సేవే తన లక్ష్యమని, దీనులకు సేవ చేయాలని తన సొంత నేలను వదిలి వచ్చిందని మదర్ థెరిసా ను కొనియాడారు. కాటన్ చీర కట్టి భారతీయ పౌరసత్వం స్వీకరించి మురికి వాడలో ప్రవేశించి మోతీ జిల్ లో ఒక పాఠశాలను స్థాపించిందని ఉషారాణి తెలిపారు. నిరాశ్రయులు, కుంటివారు, కుష్టివారు, ప్రేమించబడని వారు, సమాజం నిరాకరించబడిన వారు, భారమైన వారు మొదలైన వారిందరిని జాగ్రత్తగా చూసుకోవడమే ఆమె కర్తవ్యం గా భావించిందని ఉషారాణి తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు శాంతినగర్ అనే పేరుతో ధర్మశాలను ప్రారంభించారని ఆమె తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు, అనాథ పిల్లలకు, సేవలందించినందుకు గాను ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో మదర్ తెరిసా ఐదో స్థానంలో నిలిచారన్నారు. నేటి సమాజం మదర్ థెరిసా నుండి సేవా దృక్పథం అలవర్చుకొని ముందుకు సాగాలని, అంతేకానీ ప్రచారాలు, ప్రశంసల కోసం చేసే పనులను పుణ్య కార్యాలు అనిపించుకోవాలని ఉషారాణి అన్నారు. ఏ చిన్న సేవ అయినా నిస్వార్థంగా చేయడం చాలా ముఖ్యమని ఉషారాణి తెలిపారు. నేడు మదర్ థెరిసా జన్మదిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు మదర్ థెరిసాలా చక్కగా తయారై చూపరులను ఆకట్టుకున్నారు. అంతేకాక మదర్ థెరిసా చేసిన సేవలను విద్యార్థినిలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నేటి సమాజం నిస్వార్థం లేని సేవతో ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారం లో పురుగుల మందు నీరుత్రాగి 15 మేకల మృతి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...కోటపల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన వెల్చల్ రాసయ్య నిర్లక్ష్యం కారణంగా పెద్ద నష్టం జరిగింది. రాసయ్య తన పొలంలోని సంపులో పురుగుల మందు కలిపి మూత పెట్టకపోవడంతో, అదే గ్రామానికి చెందిన రైతు తలారి అశోక్ మేకలు ఆ నీటిని తాగి 15 మేకలు మృతిచెందాయి. అశోక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు....

## మండల అభివృద్ధికి సహకరిస్తాను

**- త్వరలో నందిగామ మండలంలో పర్యటిస్తా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**- పాలమూరు ఎంపీ డి కే. అరుణ**



సత్యమేవ జయతే - మహబుబబాద్ మహబుబబాద్ : నందిగామ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కోసం పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణమ్మని పాలమూరులోని వారి నివాసంలో కలిసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. అరుణమ్మ సానుకూలంగా స్పందించి త్వరలో నందిగామ మండలంలో పర్యటన చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులు కేంద్ర నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని గ్రామాల వేగవంతమైన అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి కూడా సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అశోక్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా సెక్రటరీ అన్నారం రాజు, మండల ప్రధానకార్యదర్శి నర్సింహ గౌడ్, హేమంత్ నాయక్, సత్యం, రాజశేఖర్, జంగయ్య , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస %-% యూరియా పాపం ఎవరిది?



సత్యమెవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో యూరియా సమస్య తీవ్రమైంది. రైతుల కష్టాలు ఊహించనంత ఎక్కువగా ఉన్నాయి. గత కొన్నాళ్లుగా లేని సమస్య ఈ ఏడాది వచ్చింది. అన్ని పార్టీలు ఒకరిపై ఒకరు నిందలేసుకుంటున్నారు. కేంద్రమే యూరియా ఇవ్వాల్సి ఉందని కానీ ఇవ్వడం లేదని తెలంగాణ అంటోంది. కావాల్సినంత యూరియా సరఫరా చేస్తున్నామని.. డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ ఇంకా కేటాయిస్తున్నామని బీజేపీ నేతలంటున్నారు. రెండు పార్టీలు కలిసి నాటకాలాడుతున్నాయని బీఆర్ఎస్ అంటోంది. ఇలా ఎవరికి వారు నిందలు వేసుకుంటున్నారు కానీ పరిష్కారం మాత్రం కనిపించడం లేదు.

- యూరియా కోసం రైతుల వెతలు

రైతులకు పంట సాగు ప్రారంభించాలంటే యూరియా లేకపోతే అడుగు ముందుకు పడదు. వ్యవస్థీకృతమైన పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ధరలకు రైతులకు యూరియా అందిస్తారు. అయితే ఇది గాడి తప్పింది. పంపిణీ అస్థవ్యస్థంగా మారింది. ఫలితంగా పీఏసీఎస్‌ల ముందు రైతులు పడిగాపులు పడుతున్నారు. చెప్పులు లైన్లో పెట్టి.. ఎపుడు యూరియా బస్తాలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు. ఈ రోజుల్లో ఇలాంటి పరిస్థితిని ఊహించడం కష్టం. కానీ అలాంటి కష్టాలు మాత్రం వచ్చేశాయి.

తప్పు ఎవరిదైనా బాధ్యత మాత్రం కాంగ్రెస్ సర్కార్ దే !

ఇక్కడ అసలు సమస్య ప్రభుత్వ యంత్రాగం నిర్లక్ష్యానిదే. ఎంత యూరియా అవసరం పడుతుందన్నది సరిగ్గా అంచనా వేసుకోలేపోయారు. ఎంత వస్తుందన్నది కూడా అంచనా లేదు. చివరికి వచ్చిన యూరియాను పంపిణీ చేయడానికీ రూట్ మ్యాచ్ లేదు. అసలు రైతులకు ఎలాంటి సమాచారం లేదు. ఫలితంగానే ఈ పరిస్థితి ఏర్పడింది. కనీసం లైన్లలో నిలబడకుండా.. ఫలానా తేదీన మీకు యూరియా అందుతుంది వచ్చి తీసుకోండి అనే సమాచారం నమోదు చేసుకున్న రైతులకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసినా రైతులు ఇలా పడిగాపులు పడేవారు కాదు. ఇక్కడ తప్పు ఎవరిది అన్నది కాదు.. బాధ్యత మాత్రం కాంగ్రెస్ పార్టీపై పడింది. అధికారంలో ఉంది కాంగ్రెస్ కాబట్టి బాధ్యత కూడా తీసుకోవాల్సి ఉంది.

- నానో యూరియాపై ఎందుకు చైతన్యం కల్పించలేకపోయారు ?

యూరియా సమస్య ఏర్పడుతుందని తెలిసినప్పుడు.. నానో యూరియాపై ఎక్కువగా అవగాహన కల్పించాల్సి ఉంది. నిజానికి నానో యూరియా అందుబాటులో ఉంది. కానీ రైతులకు దానిపై నమ్మకం లేదు. నానో యూరియా ఇస్తామన్నా వారు తీసుకోవడం లేదు. ఇలాంటి ఉత్పత్తులను విడుదల చేసేటప్పుడు.. అందుబాటులోకి తెచ్చేటప్పుడే.. వాటిపై వినియోగదారులకు నమ్మకం కలిగించేలా చేయడం మార్కెటింగ్ స్ట్రాటజీ. ఓ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా తీసుకు వస్తున్నప్పుడు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కనీసం ఆ ప్రయత్నం కూడా నానో యూరియా విషయంలో తీసుకోలేదు.

తప్పుడు ఎవరిది అన్నది రాజకీయాలకు మాత్రమే అవసరం. రైతులకు అవసరం లేదు. రైతులకు కావాల్సింది యూరియా. అది అందించే ఏర్పాట్లను అధికారంలో ఉన్న పార్టీలు చేయాలి. రాజకీయాలు ఎక్కడైనా చేయవచ్చు కానీ రైతుల్ని ఇబ్బంది పెట్టి.. తప్పు మీదంటే మీది అని నిందలేసుకోవడం వల్ల కాదు.

# తెలంగాణలో రాజీనామాల సవాళ్లు %-% ఒక్కరూ చేయరు !



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో రాజీనామాల సవాళ్లు వినిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ యాత్రను సమర్థించుకోవడానికి తెలంగాణలోనూ ఓట్ చోరీ జరిగిందని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆరోపించారు. ఓట్ చోరీ చేయకపోతే బండి సంజయ్ కు అంత మెజార్టీ ఎలా వస్తుందని వాదించారు. తెలంగాణలో బీజేపీ తరపున గెలిచిన వాళ్లంతా ఓటు చోరీ ద్వారానే గెలిచారని ఆరోపించారు.

మహేష్ గౌడ్ ఆరోపణలకు.. బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. అలా అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వచ్చిందని..తామే ప్రభుత్వం ఏర్పాటు చేయాలి కదా అని ప్రశ్నించారు. ఇప్పుడయినా మించిపోయింది లేదు.. దొంగ ఓట్లు అన్నీ తీసేసి.. మళ్లీ ఎన్నికలకు వెళదాం.. రాజీనామాలు చేయాలని సవాల్ చేశారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు కూడా అదే డిమాండ్ చేశారు. తాము ఓడిపోయిన చోట్ల ఓట్ చోరీ ఆరోపణలు చేస్తే ఓ రకంగా కన్విన్సింగ్ గా ఉండేదేమో కానీ గెలిచిన చోట.. ప్రభుత్వం ఉన్న చోట.. సగం పార్లమెంట్ సీట్లలో గెలిచిన చోట కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేయడం ఎబ్బెట్టుగా మారింది.

అసలు ఓటు చోరీ డౌట్ ఉండాల్సింది బీఆర్ఎస్ పార్టీకి. ఆ పార్టీ సగం సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఇంత ఘోరంగా ఓడిపోతామని అనుకోలేదు. కానీ ఆ పార్టీ ఈ అంశంపై ఒక్క మాట మాట్లాడలేకపోతోంది. వైపీపీకి, బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటే సమస్య. అందుకే తెలంగాణలో రాజకీయాలు..కాంగ్రెస్ , బీజేపీ అన్నట్లుగా మారిపోతున్నాయి. ఓటు చోరీ రాజకీయంతో వారు గ్రౌండ్ లో తామిద్దరమే ఉండేలా చూసుకుంటున్నారు.

## పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు:

**రఘునందన్ రావు**

**- ఓటు చోరీకి పాల్పడితే అన్ని పార్లమెంట్ స్థానాలను బీజేపీయే గెలిచేదన్న ఎంపీ**

**- అందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళదామా? అని సవాల్**

**- కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచిందని ప్రశ్న**

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని, ఓటు చోరీకి పాల్పడి ఉంటే దేశంలోని అన్ని పార్లమెంట్ స్థానాలను తామే గెలుస్తామని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యత మరిచి మాట్లాడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ ఎంపీలందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళతామని, దానికి కాంగ్రెస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాజీనామా చేసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.మేం ఓట్ల చోరీకి పాల్పడినట్టయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచింది, అసదుద్దీన్ ఒవైసీ ఎలా విజయం సాధించారని నిలదీశారు. దమ్ముంటే మీ ఎనిమిది మంది ఎంపీలతో రాజీనామా చేయించాలని, తాము కూడా రాజీనామా చేస్తామని అన్నారు. కొత్త ఓటరు లిస్టుతో మళ్లీ ఎన్నికలకు వెళదామని వ్యాఖ్యానించారు. అప్పుడు వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుస్తాయని అన్నారు.

బీజేపీని అడిగి కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. కుంటిసాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై నిజాయతీగా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ లోపం కారణంగానే యూరియా కొరత తలెత్తిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత ఇక్కడే ఎందుకు ఉందని ప్రశ్నించారు.

## మైనర్ బాలిక పై అత్యాచార కేసులో ఇద్దరు ముద్దాయిలు లకు యావజ్జీవ జైలు శిక్ష విధించిన పోక్స్ కోర్టు

**బాధితురాలికి 3 లక్షల రూపాయలు నష్ట పరిహారం**

**ముద్దాయిల కు యావజ్జీవ జైలు శిక్ష వారు జీవించినంత కాలం**

**పోలీస్ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



సత్యమేవ జయతే - తిరుపతి తిరుపతి : ్ర పోక్సో కేసులో నిందితులు చిత్తూరు.జిల్లా కు చెందిన బుక్కే వెంకటేష్ (34) (%ూా% 1) ,రాజమోహన్ నాయక్ (34)(%ూా% 2) లపై నేరం ఋజువు కావడంతో పోక్సో కోర్టు గౌరవ జడ్జి ఎం.శంకర రావు ఒకొకరికి జీవిత కాలం యావజ్జీవ జైలు శిక్ష అందులో భాగంగా %ూా% 1 కు రూ . 17 ,500/- %ూా%2 కు రూ .13,500 /- జరిమానా విధించారు .బాధితురాలికి 3 లక్షల రూపాయలు నష్ట పరిహారం మంజూరు చేసారు.

- మదనపల్లి కి చెందిన 16 సంవత్సరములు వయస్సు కలిగిన మైనర్ బాలిక నవంబర్ 24 వ తరికన 2019 లో తిరుమల కు వెళ్లి దేవుడి ని దర్శనం చేసుకొని వచ్చి రాత్రి తిరుచానూరు కు వెళ్ళడానికి నడచి వెళుతుండగా తిరుచానూరు మండలం బ్రాహ్మణ పట్టు కి చెందిన చిత్తూరు.వెంకటేష్ తన మోటార్ సైకిల్ లో రాగా అతని లిఫ్టు అడగగా అతను మైనర్ బాలికను తన మోటార్ సైకిల్ లో ఎక్కించుకొని తిరుచానూరు వద్ద దింపకుండా తిరుచానూరు దాటుకొని ముళ్ళపూడి గ్రామం సమీపంలో వెళుతూ మోటార్ సైకిల్ లో పెట్రోలు అయిపోయింది అని నిలిపివేసినాడు . వారు ఇరువురు కలిసి మైనర్ బాలికను అత్యాచారం చేసినారు. బాధితురాలు నింతుల చెరనుంచి తపించుకుని తప్పించుకొని అరుచుకుంటూ రోడ్డు వైపు కు రాగా కొంత మంది అటువైపు వస్తూ యుండగా వారు తనను నిలిపి ఏమి జరిగింది అని విచారించడం చూసి నిందితులు పారిపోయినారు .

- మైనర్ బాలిక తన తల్లిసహాయం తో తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినారు.తిరుచానూరు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఛార్జ్ షీట్ దాఖలు చేసారు .

- చిత్తూరు గౌరవ పోక్సో కోర్టు లో కేసు ను విచారించిన తరువాత ఇద్దరు ముద్దాయిలు పై నేరం రుజువు కావడంతో గౌరవ జడ్జి ఇద్దరు ముద్దాయిల కు యావజ్జీవ జైలు శిక్ష వారు జీవించినంత కాలం వరకు జైలు శిక్ష అనుభవించేలా శిక్ష విధించి తీర్పు ఇచ్చారు.

- గౌరవ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వి. మోహనకుమారి ప్రాసిక్యూషన్ తరపున కేసు వాదించారు.కోర్టు లైసన్ ఆఫీసర్ గిరీష్ సాక్షులను కోర్టు లో హాజరు పరిచారు .

- ఈ కేసులో విశేష ప్రతిభ కనబరచిన స్పెషల్ పీ.పీ. గారిని , లైసెన్ ఆఫీసర్ ని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్.,వారు అభినందించారు.

**రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది ద్వంద వైఖరి.**

**- చేతలు కాదు కోతల సీఎం రేవంత్ రెడ్డి.**

**- ఆరు గ్యారెంటీలు అమలులో అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం**

**- ఎప్పటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీరామ రక్షా**

**- జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు.**



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు రైతుల పట్ల ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నాయని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు. జిల్లాలో యూరియా కొరత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్ చౌరస్తా లో ధర్నా చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు .

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...

తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కోతల ప్రభుత్వం తప్ప, చేతల ప్రభుత్వం కాదన్నారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరత్తనట్లు వ్యవహారిస్తుందని ఆరోపించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారు పాదయాత్ర చెయ్యడం విడ్డురంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యలు తెలుసుకుంటూ పాదయాత్ర చేయ్యాలన్నారు. ఆరు గ్యారంటీ ల ఊసే లేదని, 420 హామీలతో తెలంగాణ ప్రజల్ని నిండా ముంచిందన్నారు. పాదయాత్ర లో తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి, పెంచిన పెన్షన్ ఏ ఒక్కటి హామీ అమలు కాలేదన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. నువ్వు కొట్టు, నేను ఏడుస్తా అన్నట్లుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలా వైఖరి ఉండడం బాధకారం అని అన్నారు. తెలంగాణ మళ్ళీ పునర్వభవం కావాలంటే బీఆర్ఎస్ అధికారం లోకి రావాలని, ఏనాటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీ రామ రక్షా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ రాయికల్ సారంగాపూర్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు బర్కం మల్లేష్ తెలు రాజు పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు మాజీ జడ్పీటీసీ లు మహేష్ కొలుముల రమణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్ రావు,ఎల్లా రాజన్న గంగాధర్ అంజన్న వెంకటేష్ మాజీ ఎయంసి వైస్ చైర్మన్ ఆసిఫ్ ఉప సర్పంచ్ పద్మ తిరుపతి నాయకులుశీలం ప్రవీణ్ కమలాకర్ రావు వెంకటేశ్వర్ రావు గంగారెడ్డి మల్లేష్ హరీష్ అనురాధ నక్క గంగాధర్ గాజుల శ్రీనివాస్ వోల్లల గంగాధర్ నిరంజన్ అది రెడ్డి శ్రీపాల్ మోహన్ పుదరి శ్రీనివాస్ భాస్కర్ నాయక్ బాలే చందు ప్రతాప్ ప్రణయ్ భగవాన్ భారత్ బోగు సత్తయ్య యోహన్ సాయి వెంకట్ ముత్యం చాంద్ కిషన్ రవి ఫహద్ వహీద్ రైతులు %దీ=రా% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహరేన్ జైలు నుంచి 5 గురిని విడిపించండి

**- సీఎం ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు**

**- ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు**



సత్యమేవ జయతే – నిజామాబాద్నిజామాబాద్ : బహరేన్ లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యులలో నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు సహాయం కోసం మంగళవారం హైదరాబాద్ లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట అందరు కల్సి ఒక ఉమ్మడి వినతిపత్రం ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు. వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఓ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం, నిల్వ, మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో... ముగ్గురికి మూడేళ్లు, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది. వీరిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన నకిడి లింబాద్రి (డిచుపల్లి), కర్రోల్ల లక్ష్మినర్సింహ (మల్లారం), తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి), జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు ఉన్నారు. గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళు తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసేపని మంచో... చెడో అవగాహన లేకపోవడం ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు. యజమాని ఒత్తిడి వలన అమాయకులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విషయాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి 'క్షమాబిక్ష' లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచుపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మజడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరుతున్నారు.

## డయాలసిస్ రోగులకు అవగాహన సదస్సు

సత్యమేవ జయతే – షాద్ నగర్ షాద్ నగర్ : డయాలసిస్ చేసినప్పుడు శరీరం నుండి వ్యర్థాలు ఉప్పు మరియు అదనపు ద్రవ్యాన్ని శరీరంలో పేరుకు పోకుండా బయటకి పంపిస్తుందని అపెక్స్ డయాలసిస్ ఇంచార్జ్ రాజశేఖర్ తెలిపారు. షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు అపెక్స్ డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న రోగులకు అపెక్స్ సెంటర్ నిర్వహిస్తున్న ఇన్చార్జి రాజశేఖర్ డయాలసిస్ చికిత్స గురించి మాట్లాడుతూ...మానవుని శరీరంలోని కిడ్నీ విఫలమైనప్పుడు మరియు కిడ్నీ మీ శరీర అవసరాలకు చూసుకో లేనప్పుడు డయాలసిస్ అవసరం అవుతుంది. డయాలసిస్ చేయడం వలన అధిక సోడియం, పొటాషియం మొదలైన కొన్ని ఎలక్ట్రోలైట్లను సరైన స్థాయిలో నిర్వహించబడుతుందని రాజశేఖర్ తెలిపారు. షాద్నగర్ డయాలసిస్ సెంటర్లో ప్రతిరోజు 18 నుండి 20 మందికి డయాలసిస్ నిర్వహిస్తున్నామని, మొత్తం పేషెంట్లు 43 మంది ఉన్నారని, నెలలో 480 మందికి డయాలసిస్ నిర్వహిస్తున్నామని రాజశేఖర్ తెలియజేశారు. అందువలన షాద్నగర్ లోని పేషెంట్లు మన ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు నాగమణి , పద్మ మరియు నరేష్ టెక్నీషియన్ పాల్గొన్నారు...

# దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక ను సరఫరా.

**- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుక ను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్ ల ఏర్పాటు .**

**- సాండ్ బజార్ ప్రారంభోత్సవం %-% ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా**

**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా పరిధిలో,ఆందోల్ నియోజకవర్గం లో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట %-% జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది. ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు. ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారుసాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌ సింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు. సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా , జిల్లా అదనపు ( స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా. మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , హౌసింగ్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## అంతర్ జిల్లా మేకల దొంగల ముఠా అరెస్ట్

**%-% రూ.2.40 లక్షల నగదు, 22 గొర్రెలు, 8 కార్లు సీజ్**

**%-% వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**

సత్యమేవ జయతే – నీలగిరి నీలగిరి : ఖరీదైన కార్లలో రాత్రి సమయాల్లో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న 16 మందితో కూడిన నాలుగు అంతర్ జిల్లా దొంగల ముఠాలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.2.46 లక్షల నగదు, 22 గొర్రెలు, రూ.17 లక్షల విలువ గల 8 కార్లను స్వాధీనం చేసుకున్నట్లు వెలడించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత కొంత కాలంగా జిల్లాలో మేకలు, గొర్రెలు వరుసగా చోరీకి గురైతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం సమయంలో శాలిగౌరారం మండలంలోని బైరవోనిబండ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న సమయంలో అటుగా వచ్చిన షిఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేసేందుకు దగ్గరకు వెళ్తుండగా అందులోని వారు తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వెంటనే వాహనాన్ని వెంబడించి పట్టుకోగా అందులో ముగ్గురు పురుషులు, ఓ మహిళ ఉన్నట్లుగా తెలిపారు. వారి వేలి ముద్రలను స్కాన్ చేయడంతో సంఘం, వెంకటేశ్, వెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, సంపంగి శారద, దాసర్ల వినోద్ కుమార్ అలియాస్ కోటిగా గుర్తించినట్లు తెలిపారు.

వీరిపైన గతంలో నల్లగొండ రూరల్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్‌పల్లి, నల్లగొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పోలీస్ స్టేషన్లలో మేకల దొంగతనాల కేసులు నమోదై అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడించారు. వీరితో పాటు పరిచయం ఉన్న మరో 12 మందితో కలిసి నాలుగు ముఠాలుగా ఏర్పడినట్లు తెలిపారు. పట్టుబడిన వారు ఒక గ్యాంగ్‌గా వరికుప్పల రవి ఏ చింటూ, గండికోట శివకుమార్, అమ్ములూరి విజయ్, వరికుప్పల రాజు, లింగాల అశోక్, ఉండం కళ్యాణి, కొటేశ్ ( లక్ష్మీ, కనుకుల బేబీ, రెండో గ్యాంగ్‌గా వల్లెపు ప్రసాద్, మత్యాల సహదేవ్, మూడో గ్యాంగ్‌గా కోడిసే వంశీ కృష్ణ, కంపాటి హుస్సేన్, కంపాటి అజయ్ కుమార్, మట్టి సురేశ్ నాలుగు గ్యాంగ్‌లుగా ఏర్పడినట్లు తెలిపారు. వీరంతా ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాల్లో వచ్చి మేకలు, గొర్రెలను కార్లలో వేసుకుని దొంగతనాలకు పాల్పడేవారన్నారు.

విచారణలో వీరంతా జిల్లాలో 15 చోట్ల, రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల పరిధిలో 10 చోట్ల మేకల దొంగతనాలకు పాల్పడినట్టు తేలిందన్నారు. దొంగలించిన మేకలను సంతల్లో అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవారన్నారు. మొత్తం 23 నేరాలకు సంబంధించి 200కు పైగా మేకలు, గొర్రెలు అమ్మినట్లు తెలిపారు. కేసును నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి పర్యవేక్షంలో చేధించారు. డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నల్లగొండ సీసీఎస్ సీఐలు ఎం.జితేందర్ రెడ్డి. ఎం.నాగభూషణ్, శాలిగౌరారం సీఐ కె.కొండల్ రెడ్డి, నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు, ఎస్ఐలు శివకుమార్, విజయ్ కుమార్, రవి, రవి కుమార్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, వహీద్ పాషా, సూఫీయాన్ అలీ, రామ్ ప్రసాద్, నాగరాజు, సీసీఎస్ కానిస్టేబుల్ ఆశ్రార్, మహేశ్, సాయి, వెంకట్ రామ్‌ను ఎస్పీ అభినందించారు. వారికి ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసికట్టుగా పోరాటం చేద్దాం

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు లాయక్ పాషాతెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143, ఎలక్ట్రానిక్ మీడియా టెంజు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం గంభీరావుపేట మండలం నర్మాల లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టుల హక్కుల సాధింపు కోసం, సంక్షేమం సాధన, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టు సమాజం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రభుత్వం తరపున రావలసిన హెల్త్ కార్డులు ఇంతవరకు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు వెంటనే హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అక్రిడిటేషన్ కార్డుల పొడగింపు విధానానికి స్వస్తి పలికి కొత్త కమిటీలను ఏర్పాటు చేసి నూతన కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం నివేశన స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను జిల్లా కమిటీ తీవ్రంగా పరిగణించింది. జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని కోరారు. మండలాల వారీగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ను బలోపేతం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సామల గట్టు, మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, పరశురాం ,అనిల్ కుమార్, కోశాధికారులు అందే దేవేందర్, సయ్యద్ ఖలీమ్, కార్యదర్శులు షేక్ రియాజ్, బాలరాజు, మోహన్, సలావుద్దీన్, శేఖర్ రెడ్డి, పంజా సంపత్ కుమార్, రమేష్, బాబు, లతోపాటు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు. వీరితోపాటుగా ప్రెస్ క్లబ్ ఎల్లారెడ్డిపేట సభ్యులు పోతుల గాంధీ బాబు,రెడ్డి మల్ల సత్యనారాయణ జనగామ రమేష్, ఏర్పుల నారాయణ, ముద్రగోల కృష్ణ ఆరెపు భూశంకర్, రెడ్డి మల్ల నరసయ్య అనాసరి సాయికిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై అవగాహనలేని సీఎం రేవంత్ రెడ్డి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్

సత్యమేవ జయతే – కట్టంగూర్ కట్టంగూర్ : రైతులకు యూరియా ఎంత అవసరమవుతుందో కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. మంగళవారం కట్టంగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద జరుగుతున్న ఎరువుల పంపిణీని సందర్శించి రైతులతో మాట్లాడి స్టాక్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు వేసుకునే సమయంలో అన్నదాతలు సొసైటీ ముందు యూరియా బస్తాల కోసం రోజంతా పడిగాపులు కాసే పరిస్థితిలు నెలకొన్నయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాహకంతోనే రాష్ట్రంలో యూరియా సమస్య తలెత్తిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నేర్చవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని దద్దమ్మ పాలన చేస్తోందన్నారు. రాష్ట్రంలో మంత్రులు ఒక్కొక్కరు ఒక్కోలా యూరియా కొరతపై మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులు యూరియాను రైతులకు పంపిణీ చేయకుండా అధికార పార్టీ నాయకులకు దొడ్డిదారిన పంపిణీ చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు సకాలంలో యూరియా అందజేశారని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో పోలీసుల పహారాలో ఎరువులు పంపిణీ చేయాల్సిన దుస్థితి నెలకొనడం సిగ్గుచేట్టన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతులకు సరిపడ స్టాక్ తెప్పించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెరుకు వెంకటాద్రి, పాదూరి శిశుపాల్ రెడ్డి, మేకల రమేష్, తండు సోమయ్య, నిమ్మనగోటి శివ, పాశం సత్తిరెడ్డి, చౌగోని శంకర్, చింతమల్ల శ్రీను, ఊటూరి నాగయ్య, పాలడుగు ఏను, బెల్లి సందీప్, రవి వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన జిహెచ్ఎంసి వారి సహకారంతో నేతాజీ నగర్ కాలనీలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించడం జరుగుతుందని

అన్నారు. ఈనాటి సమాజంలో వాడ వాడలో వీధి వీధినా ఇంటింటికి కెమికల్స్ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించి తదుపరి చెరువులలో నదులలో వాగులలో నిమజ్జనం చేస్తారు. దీనివల్ల నీటి కాలుష్యమే కాకుండా అనేక రకాలుగా పర్యావరణానికి హాని కలుగుతుంది. అందరం పూజించే ఆ విఘ్న దేవుని మనం అందరం పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా మట్టి విగ్రహాలను పూజించి భక్తితో భజనలు చేస్తూ నిమజ్జనం చేయాలని అన్నారు. రణగొణ ధ్వనులతో డీజే లతో అడ్డంగా చిందులేస్తూ భక్తి భావంతో కాకుండా నలుగురికి ఇబ్బంది కలిగే విధంగా బాణసంచా పేలుస్తూ గొప్పగా భక్తి భావం చూపిస్తున్నట్టు నిమజ్జనం పూర్తిగా గావిస్తున్నారు. అలాకాకుండా భక్తితో భజనలు చేస్తూ ఆ విఘ్నదేవుని మనస్ఫూర్తిగా కొలుస్తూ విఘ్నాలన్ని తొలగిపోవాలని పూజించాలి అన్నారు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది జిహెచ్ఎంసి సూపర్వైజర్ భరత్ రెడ్డి సూపర్వైజర్ రాందాస్ మరియు సిబ్బంది మరియు నేతాజీ నగర్ అసోసియేషన్ సభ్యులు శంకర్ మార్వాడి, మణికంత, మురుగన్ వేలు, సాయిచంద్ పైల్వాన్, అశోక్, రాజు, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొని మట్టి వినాయకుడిని పంపిణీ చేశారు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.

# కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!



కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభైతొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవైనాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హొటళ్ళలోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హౌమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అని అన్నారు మహాత్మా జ్యోతిరావు ఫూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైన గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఏం చెప్పారో గమనించండి... "బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90శాతం ప్రజలకు రెండువేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలమయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.

మంత్రాలయ మఠంలో– చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఉడ్చుడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్ట్‌లుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృథా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన, దళితులయినా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలెంటీర్‌లు దళితుల ఇండ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఊళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పూ? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లోనే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తలవంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పరిపాలకులు సిగ్గుపడాలి!

కర్నాటకలో కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమాన విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేండ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా... ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని... అందుకు 25వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంతశక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు – గోరుతో పోయేది గొడ్డళ్ళదాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపాడు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశాడు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయేండ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసనొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి' – అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చళ్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశాడు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృథా కదా మిత్రోఁ?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర–నిమ్న వర్గాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్గానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే – అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది – మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే – అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే– అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం... అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధిజ్ఞానం పెరుగుతుంది. రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు.

'పోనీలే – నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో" – అని ముఖం మాడ్చుకుని, ముఖం కూడా తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ... భగవద్గీతలోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముందు అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది– అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే – మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు – మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వుకొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు – బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడ గూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం– (త్రిన్ష:9/93) పురుషులు 24–30ఏళ్ళ వయసులో 8–12ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలి. ఇదే కాదు 3–4 ఏళ్ళ బాలికలకు 7–8ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో కొనసాగింది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

**నేను విప్లవ కారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికీ అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతిస్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే!**

## పుత్తడిబొమ్మ



పరిమళిస్తూ పువ్వులు పూస్తున్నాయ
పవన తరంగాలు పలుకరిస్తున్నాయ
పిల్లకాలువ పరుగులు పులకరిస్తున్నాయ
కోకిలమ్మ పాటలు వీనులవిందు
చేస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
మమతల కోవెలలోని తలపులు
తెరవలేదే?

గోదారమ్మ హొయలు
పరుగులెడుతున్నాయ
చెట్లు కదిలి వానచినుకులు
తడిపేస్తున్నాయ
అందెల సవ్వడులు ఘల్లుమంటున్నాయ
అందమైన కురులు
సిగ్గులొలుకుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కొలనులో విరిసిన తామరులు
పలుకలేదే?

ఇంద్రధనుస్సులోని రంగులు
కుంచెకంటాయ
పురివిప్పి మయూరములు
ఆటలాడుతున్నాయ
గువ్వా గోరింకలు గూటికి చేరుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కమ్మని కలలుగన్న నా కంటికి
నిదురలేదే?

లేగదూడలు పాలకు చిందులేస్తున్నాయ
కడలి కెరటాలు తీరాన్ని తాకుతున్నాయ
తారకలు నింగిలో
మిలమిలమెరుస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
తరుముతున్న తరంగాలు నిలకడగ
నిలువలేదే?

ఉత్తరాలన్నీ పుస్తకాలుగా మారుతున్నాయ
చెదలు పట్టిన కాగితాలు
చిరిగిపోతున్నాయ
ఎదురుచూపులతో కళ్ళు
అలసిపోతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడి బొమ్మ
కానరాదే?
కథ కంచికి చేరుతుంటే చివరి చరణం
పాడలేదే!

# బాలసాహిత్యంలో కాల్పనిక కథల పాత్ర

తెలుగులో కథ లేదా కత ఒక సాహితీ ప్రక్రియ. తెలుగు అకాడమీ నిఘంటువు ప్రకారం కథ అనగా కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్యగ్రంథం. కథ అంటే నీతి. కథ ఒక రీతి. కథ అంటే నిజాయితీ. పిల్లలను చేరదీసి కథలు చెప్తే ఆ కథలే పిల్లలను వేలుపట్టి నడిపిస్తాయి. నీతి చంద్రికలై దారి చూపుతాయి. రోబోటిక్ యుగంలో ఉన్నా అంతరిక్షం లో విహరించిన బేతాళ కథలు చెప్పాల్సిందే. చందమామ వంటి పుస్తకాలు చదవాల్సిందే ఎందుకంటే ఆ కాల్పనిక శక్తే మానవజాతిని ఇంతవరకు నడిపించింది. పసిమనసుల్లో ఎన్నో ఆలోచనలు రేకెత్తింపచేసింది. ఎందుకు? ఏమిటి? ఎలా అన్న ప్రశ్నలు ఉదయింపచేసి పరిష్కారాలను ప్రసరింప చేసింది. అందుకే కథలు చెప్పకు అని పిల్లలను చిన్నబుచ్చకూడదు. వాళ్ళు చెప్పింది సావధానంగా వినాలి. మెచ్చుకోవాలి అప్పుడే వారి కళ్ళల్లోని వెలుగును మనం చూడగలుగుతాం. కథలు మేలుకొలుపులు. వినేకొద్దీ ఇంకా వినాలనిపిస్తాయి. చదివేకొద్దీ ఇంకా చదవాలనిపిస్తాయి. చెప్పేకొద్దీ ఇంకా చెప్పాలనిపిస్తాయి. తాతయ్య కథ చెప్తూ ఉంటే చందమామకి కునుకు రావాలి కాని మనవలకి రాదు. జీవితాంతం చెప్పినా తరగని కథలు పిల్లలకి దారిచూపే వెలుగురేఖలు. "జ్ఞానం కంటే ఊహాశక్తి చాలా గొప్పది" అన్నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. ఈ మాట అక్షరాల నిజం. పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించడానికి కథ చెప్పడం ఓ చక్కని మార్గం. ఆయన మరొక మాట కూడా చెప్పారు" మీ పిల్లలు తెలివైనవాళ్లుగా ఎదగాలనుకుంటే వాళ్లకు మంచి కాల్పనిక కథలను చదివి వినిపించండి అని. కాల్పనిక కథలకు ఉండే గొప్పతనం అటువంటిది. అనగా అనగా అనగానే పిల్లలు ఊహా ప్రపంచంలోకి వెళ్ళిపోతారు కథలోని పాత్రల్లో తమని తాము ఊహించుకుంటారు. దృశ్యాన్ని చూస్తే అనుభూతి లభిస్తుంది కానీ ఆలోచించే అవసరం ఎక్కువ ఉండదు. అయితే కథ చెప్పడం, చదవడం, వినడం వల్ల పిల్లల్లో కాల్పనిక జగత్తు విస్తృతవౌతుంది. సృజనాత్మక సామర్థ్యం పెరుగుతుంది. కథ వింటూ ఎన్నో ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. దానివల్ల ఆలోచనా పరిధి పెరుగుతుంది. ప్రశ్నించే తత్వంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది. అన్నిటికీ మించి వివిధ పదాలను పరిచయంచేస్తూ భాషా సంపత్తిని పెంచడానికి కథలు దోహదపడతాయి.పిల్లల్లో కల్పనాశక్తి అధికంగా ఉంటుంది. వాళ్లు చిత్రవిచిత్రంగా ఊహించగలరు. ఆ ఊహలకు ప్రాణం పోయగలిగితే ఆ కల్పనాశక్తి బయటకు లాగగలిగితే వాళ్ళు కవులుగా, కళాకారులుగా, భావకులుగా తయారుకాగలరు. మానవత కలిగిన మంచి మనుషులుగా రూపు దిద్దుకుంటారు. సరియైన సూచన కాని ఆధారంకాని లేకుండా వారి కల్పనకు ఊపిరిపోయలేము. కొన్ని ఆధారాలు ఇచ్చి కథలు అల్లమనాలి. ఈ కథలు మనం అనుకున్న విధంగా ఉండాలని భావించకూడదువారికి ఇష్టమైన రీతిలో ఊహించనివ్వాలి. వాటిని భాషా నైపుణ్యపు అభ్యసనాలుగా మార్చగూడదు.మాస్టారూ మేం పిల్లలం పువ్వుల్లాంటిపిల్లలం, పిట్టల్లాంటి పిల్లలం, మమ్మల్ని పువ్వులానే చూడండి గుభాళిస్తూ వికసిస్తాం. పిట్టల్లానే ప్రేమించండి రెక్కలువిప్పి దూసుకెళతాం మమ్మల్ని భయపెట్టకండి ఆలోచించనివ్వండి ఆకాశపుటంచులు చూస్తాం. మాకు స్వేచ్ఛనివ్వండి పురివిప్పి రంగులజల్లు కురిపిస్తాం. మమ్మల్ని ఆడుకోనివ్వండి ఆటల్లోనే పాఠాలు నేర్చుకుంటాం. పాడుకోనివ్వండి పాటల్లోనే ప్రపంచాన్ని తెలుసుకుంటాం అంటోంది పిల్లల అంతరంగం. అందుకే ఉ



పాధ్యాయులైనా తల్లిదండ్రులైనా వారికి తగిన స్వేచ్ఛనిచ్చి భయంలేకుండా మాట్లాడనివ్వాలి. కథలవల్ల పఠనాసక్తి పెరుగుతుంది. వ్యక్తిత్వ నిర్మాణం జరగాలంటే కాల్పనిక కథలు తప్పనిసరిగా చదివించాలి. అందుకే బాలసాహిత్యంలో కాల్పనిక కథలకే పట్టం కట్టడం జరిగింది. అందులోనూ పేదరాసిపెద్దమ్మ కథలన్నా, పంచతంత్ర కథలన్నా, భేతాళ కథలన్నా పిల్లలు చెవికోసుకుంటారు. రాకుమారులు మాంత్రికుల కథల్లో చాలాసార్లు పేదరాసి పెద్దమ్మ కనిపిస్తుంది. మంచి వాళ్లందరికీ తలలో నాలుకలా ఉండే ఆమెకి తెలియని విషయమే ఉండదు. తన దగ్గరికి వచ్చేవారికి తగిన సలహాలనిస్తూ సమస్యలనుంచి గట్టెక్కిస్తుంది. ఇలాంటి కథలు చదవడం, వినడం వల్ల పరోపకారబుద్ధి సమస్యా పరిష్కారం పిల్లల్లో అలవడతాయి. పిల్లల్ని ఊహాలోకాల్లో విహరింపచేసే కథల్లో ముఖ్యమైనవి జానపద కథలు. ఇవి చదవడం వల్ల రాజుల సాహసాలు, విశాల హృదయం, ముందుచూపు, మంత్రుల బుద్ధికుశలత, విదూషకుల హాస్యచతురత వంటివి జానపద కథల్లో చదివి పిల్లలు ఉత్తేజితులౌతారు.

రోజువారీ దినచర్యలో విసుగెత్తిపోయినపుడు ఊహాశక్తి మందగిస్తుంది సరిగ్గా అలాంటప్పుడే రెక్కలు కట్టుకుని ఎక్కడికైనా ఎగిరిపోవాలనిపిస్తుంది. ఆ సమయంలో కాల్పనిక కథ చదివినట్లయితే అకస్మాత్తుగా ఏ పిల్ల పిశాచమో ప్రత్యక్షమై అడవిలోకి తీసుకెళ్లి మర్రిచెట్టు తొర్రలోని రత్న రాశులని చూపించవచ్చు. కోరిన చోటికి చిటికెలో చేర్చే పావుకోళ్లు సొంతం కావచ్చు. రెక్కల గుర్రాలు, పుష్పకవిమానాలు, పరకాయప్రవేశాలు ఇంకా అనేకానేక అలౌకిక అనుభూతుల్ని కలుగజేసే సమ్మోహనాశక్తి కాల్పనిక కథలకుంది. "చీమలచేత, పక్షులచేత మాట్లాడించడంలోనే గొప్పతనముంది" అంటారు గోల్డ్‌స్మిత్ అనే రచయిత. పిల్లలు సాధారణంగా జానపద కథలు ఇష్టపడతారు. జానపదకథలన్నీ అద్భుతరసాన్ని కలిగి ఉంటాయి. ఈ కథలు పిల్లల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకుని పోతాయి. వాళ్ళల్లో ఊహాశక్తిని పెంపొందింపచేస్తాయి అందువల్ల పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. మామూలుగా కనిపించనటువంటి ఆకాశంలో ఎగిరే చాప, మంత్రదండం, నీళ్లను మంత్రించి జల్లితే మనిషి జంతువుగా మారడం లాంటివి పిల్లలకి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భేతాళ కథలని కూడా పిల్లలు ఎంతగానో ఇష్టపడతారు. ఈ కథల్లోని భేతాళుని ప్రశ్నలకు రకరకాల సమాధానాలు ఊహిస్తారు పిల్లలు. పిల్లల ఊహలకందని విధంగా జవాబు చెప్తాడు విక్రమార్కుడు. అదే పిల్లలకి ఆసక్తిని కలిగిస్తుంది. ఈ కథల్లో తార్కికభావన ధర్మసందేశం మొదలగునవి ఉంటాయి. ఈ రకమైన కాల్పనిక కథలు పిల్లల మనసులమీద చెరగని ముద్రవేస్తాయి. అదే విధంగా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయి. చదువులో రాణించినా రాణించకపోయినా ఈ బాలసాహిత్యం చదివినవారు మాత్రం గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారు. పిల్లల మనోవికాసానికి, ఆనందానుభూతికి, కలలను సాకారం చేసుకోవడానికి కాల్పనిక కథలు ఎంతగానో దోహదపడ తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.అందుకే కాల్పనిక కథలకు బాలసాహిత్యంలో ప్రత్యేకమైన స్థానముంది.

# లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్! కొంతమందికి పాలు సరిపడవు.. ఎందుకంటే?



పాలు సంపూర్ణాహారం. తల్లికి పాలు పడకపోతే.. పిల్లలకు ఆవు లేదా గేదె పాలు ఇచ్చి పెంచుతారు. సాధారణంగా అందరికీ సరిపడే పాలు.. కొంతమందికి మాత్రం సరిపడవు. పాలలోని చక్కెర వారి ఒంటికి సరిపడక పోవడంతో కడుపు ఉబ్బరం, నీళ్ల విరేచనాలు వంటి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ పరిస్థితిని 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఈ సమస్యపై అవగాహన కల్పించే కథనమిది. సాధారణంగా మనందరి చిన్నపేగుల్లో 'లాక్టేజ్' అనే ఎంజైమ్స్ విడుదలవుతాయి. ఇవి పాలలో ఉండే లాక్టోజ్ అనే చక్కెరను జీర్ణం చేస్తాయి. కొందరిలో ఈ ఎంజైమ్ ఉత్పాదన చాలా తక్కువగా ఉంటుంది. అలాంటి వారిలో 'లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అనే సమస్య కనిపిస్తుంది. ఈ లాక్టేజ్ అనే ఎంజైమ్.. పాలలోని చక్కెరను గ్లూకోజ్, గలాక్టోజ్ అనే రెండు పదార్థాలుగా మారుస్తుంది. ఇవి చాలా తేలిగ్గా చిన్నపేగుల్లోకి ఇంకిపోయి.. అక్కడి నుంచి రక్తప్రవాహంలో కలిసి దేహానికి శక్తిని అందిస్తాయి. ఒకవేళ ఈ లాక్టేజ్ చాలా చాలా తక్కువగా ఉంటే.. పాలలోని చక్కెర అయిన లాక్టోజ్ చిన్నపేగుల ప్రాంతంలో రక్తంలో ఇంకిపోకుండా పెద్దపేగుల్లోకి ప్రవేశిస్తుంది. జీర్ణం కాని ఆహారంగా అక్కడికి చేరుకున్న ఆ చక్కెర పదార్థాల్లో బ్యాక్టీరియా ఉత్పన్నం అవుతుంది. దాంతో కొన్ని ఇబ్బందికరమైన లక్షణాలు కనిపిస్తాయి.

**ఇందులో రకాలు లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్‌లో మూడు రకాలు. అవి..**

**ప్రైమరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ :** చిన్నప్పుడు పాలు పట్టే సమయంలో ఉత్పత్తి అయ్యే లాక్టేజ్ మోతాదు.. శిశువుల్లో పాలు మాన్పించాక అకస్మాత్తుగా బాగా తగ్గిపోతుంది. దాంతో వాళ్లు పెరిగి పెద్దయ్యాక పాలు, పాల ఉత్పాదనల్ని సరిగ్గా జీర్ణం చేసుకోలేరు. సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చి తగ్గాక.. ఒకవేళ చిన్నపేగుల్లో లాక్టేట్ ఉత్పాదన తగ్గిపోవచ్చు. ఇక మరికొందరిలో ఏదైనా సమస్య వచ్చి, చిన్నపేగుల ప్రాంతంలో శస్త్రచికిత్స జరిగినప్పుడు కూడా ఇదే జరగవచ్చు. ఇలా వచ్చిన సమస్యను 'సెకండరీ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్' అంటారు. ఇలా జరిగినప్పుడు కనిపించే లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వల్ల పేగుల్లో బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం, సీలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్ వంటి జబ్బులకు దారితీయవచ్చు. కంజెనిటల్/ డెవలప్‌మెంటల్ లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ : కొందరు చిన్నపిల్లల్లో స్వతహాగానే పుట్టినప్పటి నుంచి లాక్టేజ్ ఎంజైమ్ సరిగా ఉత్పాదన కాదు. ఇలాంటి పిల్లల్లో పసితనం నుంచే లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ సమస్య వస్తుంది.

**లక్షణాలు :** ఈ సమస్యతో బాధపడేవారిలో పాలు తాగిన 30 నిమిషాల నుంచి రెండు గంటల్లో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కేవలం పాలు మాత్రమే కాదు.. లాక్టోజ్ ఉన్న ఇతర ఆహారాలు తీసుకున్నా కూడా ఇవే లక్షణాలు కనిపిస్తాయి. అవి..

**నీళ్ల విరేచనాలు (డయేరియా)**

**వికారం/ వాంతులు**

**కడుపు కండరాలు పట్టేయడం (స్టమక్ క్రాంప్స్)**

**కడుపులో గ్యాస్ నిండటం**

**చికిత్స :** సాధారణంగా ఈ సమస్య వల్ల కలిగే ఇబ్బంది కొంతసేపటి తర్వాత దానంతట అదే సద్దుమణిగి పోవచ్చు. కొంతమందిలో మాత్రం దీనివల్ల కలిగే ఇబ్బందులు చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే చికిత్స కోసం ఏ సమస్య కారణంగా ఇది వచ్చిందో తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఆ సమస్య తాలూకు అసలు కారణానికి (అండర్‌లయింగ్ కాజ్‌కు) పూర్తి చికిత్స చేసినప్పుడు ఈ సమస్య కూడా తగ్గిపోవచ్చు.

**డాక్టర్‌ను ఎప్పుడు కలవాలంటే..**

ముందుగా చెప్పినట్లు సమస్య తీవ్రత తక్కువగా ఉన్నవారిలో ఇది దానంతట అదే తగ్గుతుంది. అలా కాకుండా పాలతో మాత్రమే కాకుండా ఇతర పాల ఉత్పాదనలు (డెయిరీ ప్రొడక్ట్స్) తీసుకున్నప్పుడు సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే.. డాక్టర్‌ను తప్పక సంప్రదించాల్సి ఉంటుంది.

# కార్పొరేట్.. లేడీ ఫింగర్!



ప్రకటనల రంగంలోనే తొలిసారిగా.. రెడిఫ్ ఫ్యూజన్ బ్రాండ్ సొల్యూషన్స్ అనే సంస్థ వినూత్నమైన అడ్వర్టయిజింగ్ ఏజెన్సీని ఏర్పాటుచేసింది. ఇందులో సీయీవో నుంచి కాపీ రైటర్ వరకు అందరూ మహిళలే. నిజానికి టీవీ, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల్లో.. చాలా వరకూ మహిళలకు సంబంధించిన ఉత్పత్తులే ఉంటాయి. ఆయా ప్రకటనల లక్ష్యం కూడా మహిళలే. కానీ ఆ మాధ్యమాన్ని పురుషులే శాసిస్తున్నారు. ఈ ధోరణికి కాలం చెల్లినట్టే అంటున్నారు యాడ్ గురువులు. అడ్వర్టయిజింగ్ నిపుణురాలు తీస్తా సేన్ ఈ కార్పొరేట్ ప్రమీల రాజ్యానికి నాయకత్వం వహిస్తున్నారు. ఏజెన్సీ పేరు కూడా వినూత్నంగానే పెట్టుకున్నారు.. లేడీఫింగర్! ఇప్పటికే అమెరికా, యూకేలాంటి చోట్ల 'అందరూ మహిళలే' కాన్సెప్ట్‌తో చాలా కంపెనీలు పుట్టుకొచ్చాయి. ఒక కవి హృదయాన్ని మరో కవి మాత్రమే అర్థం చేసుకోగలడు అన్నట్టు, ఒక మహిళ అంతరంగం ఇంకో మహిళకే అర్థం అవుతుంది. దీంతో ప్రకటనల ఇతివృత్తాల ఎంపిక సులభం అవుతుంది. కానీ, పురుషాధిక్య ప్రపంచంలో ఈ మహిళా బృందం ఎంతవరకు విజయం సాధిస్తుందో చూడాలి.

# కళలతో ఒత్తిడిని గెలిచా



ఫిన్‌టెక్ సంస్థ కినారా క్యాపిటల్స్ సీయీవో హార్దిక షాకు చిత్రలేఖనం అంటే ఇష్టం. టీనేజ్‌లోనే కుంచెతో స్నేహం మొదలైంది. ఆ బంధం ఇప్పటికీ కొనసాగుతున్నది. 'ఇప్పుడిప్పుడే పర్ఫెక్షన్ కోసం ప్రయత్నిస్తున్నా. ముఖ్యంగా పోర్ట్రెయిట్స్ మీద దృష్టి పెడుతున్నా. మొదట్లో పెన్సిల్‌తో గీసేదాన్ని. ఆ తర్వాత చార్‌కోల్ ఎంచుకున్నా. ఆయిల్ పెయింటింగ్స్ కూడా అలవోకగా వేస్తున్నా. ఒత్తిడి నుంచి బయట పడటానికి కళలను మించిన మాధ్యమం లేదు' అంటారామె.

కినారా క్యాపిటల్స్‌కు తెలంగాణ సహా ఆరు రాష్ట్రాల్లో నూటపాతిక శాఖలు ఉన్నాయి. గత ఏడాది రూ. 2,500 కోట్ల మొత్తాన్ని చిన్న వ్యాపారులకు రుణంగా ఇచ్చింది. 'దేనికీ సులభంగా తలవంచకూడదు. ఎప్పుడూ ఓటమిని అంగీకరించకూడదు. అందుకే నేను పట్టుబట్టి కుండలు చేయడం నేర్చుకున్నా. ఇప్పుడు ఆ కుండల మీద పెయింటింగ్స్ వేస్తున్నా. మొత్తానికి మనకంటూ కొంత సమయం కేటాయించుకోవాల్సిందే' అని తోటి మహిళలకు చెబుతారు హార్దిక. ఆమె వయసు యాభై ఒకటి. రిటైర్మెంట్ ఆలోచనలు లేవు కానీ.. భవిష్యత్తు గురించి లోతుగానే ఆలోచిస్తున్నారు.

# అలంకరణకు పరిశ్రమ హొదా.. సౌందర్య సంరక్షణకు అంతర్జాతీయ ప్రమాణాలు

అలంకరణకు ఓ పరిశ్రమ హొదా తెచ్చారు. సౌందర్య సంరక్షణకు అంతర్జాతీయ ప్రమాణాలు జోడించారు. సామాన్యులను సెలెబ్రిటీలుగా మార్చారు. సెలెబ్రిటీలను స్టార్స్‌గా మెరిపించారు. వేలమంది మహిళలకు ఉపాధి శిక్షణనిచ్చి.. సమాజంలో నిలువగలమనే, గెలువగలమనే ఆత్మవిశ్వాసం నింపారు. కష్టాలకు, కన్నీళ్లకు తావులేని అందమైన సమాజమే తన లక్ష్యమని చెబుతారు 'మిర్రర్స్ లగ్జరీ సెలూన్స్' అధినేత్రి గూడపాటి విజయలక్ష్మి. అందానికి అద్దంతో అనుబంధం ఎక్కువ. కష్టపడేవారికే విజయం సొంతమవుతుంది. ఈ రెండు అంశాలే.. విజయలక్ష్మిని మునుముందుకు నడిపిస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు జిల్లా వాకాడులో పుట్టిందామె. చదువుకునే రోజుల్లోనే ఏదైనా సాధించాలనే కసి ఉండేది. అదే స్కూల్ చాంపియన్‌ను చేసింది. అప్పటికి తనకు తెలిసినవి రెండే.. చదువు, క్రీడలు. చదువు ఓ సమస్యే కాదు. తను ఏకసంథాగ్రాహి. క్రీడలంటారా? మైదానంలో దిగితే శివంగే. లాంగ్‌జంప్‌లో ప్రతి ప్రయత్నం ఓ రికార్డే. ఖోఖోలో ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టించేది. తనే కాదు, తనవాళ్లూ అందరికంటే ముందుండాలని తాపత్రయపడేది. సాయంత్రం బడి నుంచి వచ్చాక తమ్ముడికి, చెల్లికి ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పేది.



**కొత్త మలుపు**

విజయలక్ష్మి చదువు పూర్తయ్యే సమయానికి.. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. ఆ నిర్ణయం విజయలక్ష్మి జీవితాన్నీ మలుపు తిప్పింది. కొత్త సీఎం తమ కుటుంబానికి ఆత్మీయుడు కావడంతో శుభాకాంక్షలు చెప్పడానికి హైదరాబాద్ వచ్చిందామె. నేరుగా చీఫ్ మినిస్టర్ బంగ్లాకు వెళ్లింది. ఆ సమయంలో పక్కనే ఉన్న స్టార్ ప్రొడ్యూసర్ రామానాయుడుకు 'మా ఊరమ్మాయే. మీ దగ్గర ఏదైనా పని ఉంటే తీసుకోండి. చాలా టాలెంటెడ్' అని పరిచయం చేశారు నేదురుమల్లి. తిరిగి వెళ్లేటప్పుడు తన విజిటింగ్ కార్డు ఇచ్చి.. 'ఆఫీస్‌కు వచ్చి కలవమ్మా' అని చెప్పారు రామానాయుడు. మరుసటిరోజే వెళ్లి కలిసింది. అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉద్యోగం ఇచ్చారాయన. సినిమా పరిశ్రమ అంటేనే ఓ రంగుల లోకం. ఆ తళుకుల జగత్తును దగ్గర నుంచీ చూసిందామె. వెండితెర మేడిపండు చందమని తెలియడానికి ఎంతో సమయం పట్టలేదు. దీంతో, ఆ పరిశ్రమతో సంబంధం లేని వ్యక్తిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. అలా ప్రవీణ్ గూడపాటి ఆమె జీవితంలో ప్రవేశించారు.

**లక్ష్యం వైపుగా**

అప్పటి వరకూ తారల మధ్య తారలా వెలిగిన విజయలక్ష్మి పెండ్లి తర్వాత నాలుగు గోడలకే పరిమితమైంది. ఇల్లు, సంసారం.. ఇదే జీవితంగా మారిపోయింది. అంతలోనే అంతర్మథనమూ మొదలైంది. 'పెళ్లయితే ఇంతేనా? కలల ప్రయాణం ఆగిపోవాల్సిందేనా? నేను సాధించాల్సింది ఏమీ లేదా? ప్రతిదానికీ ఇంకొకరి మీద ఆధారపడి బతకాల్సిందేనా?' అని తనను తాను ప్రశ్నించుకుంది. ఆ ప్రశ్నలే ఆమెకు దిశానిర్దేశం చేశాయి. అప్పటికే బాబు కడుపులో ఉన్నాడు. తనకు బ్యూటీ సెలూన్ నిర్వహణలో కొంత అవగాహన ఉండేది. దీంతో సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని నిర్ణయించుకుంది. అందం అనగానే అద్దమే మనసులో మెదులుతుంది. కాబట్టే, తన సౌందర్యశాలకు 'మిర్రర్స్ సెలూన్' అని పేరు పెట్టింది. అప్పటికే ఆమెకు సినిమా పరిశ్రమతో స్నేహ సంబంధాలు ఉండటంతో.. పెద్దపెద్ద తారలంతా తరలిరావడం మొదలైంది.



ఎడిటోరియల్

# ఆధునిక బానిసత్వం అమానవీయం

‘నేను వెయ్యి మంది బానిసలకు విముక్తి కల్పించాను. వారు బానిసలని తెలిస్తే నేను ఇంకా ఎక్కువమందిని విడిపించగలిగే వాడిని’ అని బానిసత్వం నిర్మూలనవాది హ్యారియెట్ టబ్ మాన్ అన్నారు. ఆమె మాటలు ఓ చేదు వాస్తవాన్ని బయటపెడుతున్నాయి. బానిసత్వం చట్టం చేసినంత మాత్రాన అంతరించిపోదు. అజ్ఞానం, భయం, బలహీనత ఉన్న చోట అది కొనసాగుతూనే ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు చట్టబద్ధంగా రద్దు చేసినప్పటికీ, బానిసత్వం మరో రూపంలో వృద్ధి పొందుతూనే ఉంది. వెట్టి చాకీరీ, మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, వలస కార్మికుల నిర్బంధ పని, దుర్వినియోగం రూపంలో సాగుతోంది. ఈ సంకెళ్లు ఇనుప సంకెళ్లు కాకపోవచ్చు. కానీ లక్షలాదిమందిని అలాగే కఠినంగా బంధిస్తున్నాయి. బానిసత్వం గత చరిత్ర అని నమ్మడంలో ప్రమాదకరమైన ఆత్మసంతృప్తి ఉంటుంది.అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఐదు కోట్లమంది ఆధునిక బానిసత్వంలో బలవంతపు శ్రమలోనో, బలవంతపు (%శ్రీుఎశీతీ టశీతీషవం%) వివాహ వ్యవస్థలోనో చిక్కుకున్నారు. ఈ సంఖ్యే మన భ్రమలను కూప్పకూలుస్తోంది. బానిసత్వం కేవలం పేరు మారింది. కాంట్రాక్టర్లు దీనిని ఉపాధి అంటారు. అక్రమ రవాణాదారులు దీనిని వలస అవకాశాలు అని వ్యవహరిస్తారు. ప్రభుత్వాలు దీనిని అక్రమ చొరబాటుదారులుగా ముద్ర వేస్తాయి. అయినా ప్రాథమికంగా అదే పాత పద్ధతి. గౌరవం ఉండదు, ఎన్నుకునే వీలు ఉండదు, బలవంతంగా సేవ చేయక తప్పదు. ‘జ్ఞానం మనిషిని బానిసగా ఉండడానికి అనర్హుడిని చేస్తుంది’ అని బానిసత్వం నిర్మూలనవాది ఫ్రెడరిక్ డగ్లస్ హెచ్చరించాడు. అయినా నేడు లక్షలాదిమంది కార్మికులకు తమ బానిసత్వాన్ని ప్రశ్నించే జ్ఞానం కానీ, ధైర్యం కానీ లేదు. ముఖ్యంగా వలస కార్మికులు సులక్షంగా చిక్కుతారు. వారికి స్థానిక భాష మాట్లాడడం రాదు. చట్టాలు తెలియవు, మనుగడ సాగించాలంటే పని చేయాల్సిందే. యజమానులు, దళారులు ఈ బలహీనతను ఉపయోగించుకుని వారి జీవితాలను చీప్ లేబర్‌గా ఉపయోగించుకుంటున్నారు. మరో దారుణం ఏమిటం ప్రజాస్వామ్యం, మానవహక్కులు, ప్రపంచ పాలన గురించి గొప్పలు చెప్పుకునే ప్రపంచంలో బానిసత్వం సజీవంగా ఉంది. స్పష్టంగా కన్పించకపోయినా మరుగున దాగి ఉంది. భారతదేశం ఈ హిపోక్రసీకి అతీతం కాదు. బెంగాలీ మాట్లాడే వలస కార్మికుల దుస్థితి ఇందుకు ఉదాహరణ.వారు పశ్చిమబెంగాల్, అసోం పౌరులైనా, బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులైనా దాదాపు బంగ్లాదేశ్ చొరబాటుదారులనే ముద్ర వేసేస్తున్నారు. ఈ కార్మికులు వివక్షకు గురవుతున్నారు. వారిని బయటి వ్యక్తులు అని పిలుస్తూ, సమాజం వారి దోపిడీని సమర్థిస్తోంది. ఆ ముద్రపడిన తర్వాత ఈ కార్మికులు, మురికి పనులు, అత్యంత ప్రమాదకరమైన ఉద్యోగాల్లో బలవంతంగా నెట్టివేయబడతారు. భద్రతా పరికరాలు ఉండవు, మురుగునీరు శుభ్రపరచడం, కాంట్రాక్టులు లేకుండానే నిర్మాణ కార్మికులుగా, పెద్దగా వేతనాలు, గౌరవం లేని పని మనుషులుగా పని చేస్తున్నారు. చాలా మందిని ముందే అప్పురూపంలో డబ్బు చెల్లించి బలవంతంగా పనుల్లో చేర్చుకుంటారు. అప్పులు తీరవు, తిరిగి చెల్లించలేరు.అప్పులు పెరిగిపోతూనే ఉంటాయి. నిర్మొహమాటంగా మాట్లాడితే ఇది బానిసత్వం. కార్మికులకు గౌరవం లేకుండా, బలవంతంగా పని చేయించడం, చట్టపరమైన రక్షణ నిరాకరించడం, దీనిని వలసదోపిడీ అని తోసిపుచ్చడం దారుణం. భారతదేశంలో రోహింగ్యాలు, బంగ్లా శరణార్థుల పట్ల వ్యవహిస్తున్న తీరు ఇంకా దారుణం. వారికి దేశం లేదు. ఎదురించే సత్తా, నోరు లేదు. చెత్త ఎరుకోవడం వంటి దిగజారుడు పనులలోకి వారిని నెట్టివేస్తున్నారు. వారి విలువను, వారు ఆర్థిక వ్యవస్థకు చేసే ప్రయోజనంతోనే బేరీజు వేస్తారు. ప్రజాస్వామ్య విలువల గురించి గొప్పగా చెప్పుకునే భారతదేశం ఈ వైరుధ్యాన్ని తప్పించుకోలేదు. మానవహక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉంది.ప్రపంచంలో ఇతర దేశాలను వేలెత్తి చూపించే ముందు యూరప్ తన మనస్సాక్షిని స్వయంగా పరీక్షించుకోవాలి. సిరియా, లెబనాన్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి యుద్ధ సమయంలో పారిపోయిన శరణార్థులు భద్రతకోసం యూరప్ చేరుతున్నారు. కానీ, కొత్త సంకెళ్లలో చిక్కుకుంటున్నారు. ఇటలీలో సిరియనా వలసదారులు తక్కువ జీతాలకు పంటలు పండిస్తారు. జర్మనీలో శరణార్థులు కనీస జీతం కూడా లేకుండా ఇళ్లలో పని మనుషులుగా పని చేస్తారు. ఫ్రాన్స్ లో శరణార్థులు ఎలాంటి రక్షణ లేకుండా నిర్మాణాలలో వెట్టి చేస్తున్నారు. యురోపియన్ దేశాలు ప్రపంచానికి మానవ హక్కుల గురించి పెద్దగా ఉపన్యాసాలు ఇస్తూనే, శరణార్థుల దోపిడీ ద్వారా నిశ్శబ్దంగా ప్రయోజనం పొందుతున్నాయి. ఇదో హైలెవెల్ హిపోక్రసీ, శరణార్థులను యుద్ధ బాధితులుగా కాక చవకగా, వాడుకుని పారేసే కార్మికులుగా పరిగణిస్తున్నారు.పెట్టుబడిదారీ విధానంలో ఆధునిక పద్ధతుల్లో సాగుతున్న బానిసత్వం కాక ఇది ఏమిటి? 19వ శతాబ్దపు బానిసత్వ నిర్మూలన చట్టాలతో బానిసత్వం అంతమైందని ప్రకటించుకుంటూ మనల్ని మనం మోసం చేసుకుంటున్నాం.

# పెరుగుతున్న కుబేరులు అప్పుల్లో ప్రభుత్వాలు




%మొత్తం ప్రపంచ సంపద 471 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇందులో సుమారు 16 ట్రిలియన్ డాలర్ల సంపద సుమారు మూడువేల మంది కుబేరుల మధ్య కేంద్రీకృతం కావడం ఆలోచించదగ్గ విషయం. ప్రపంచం మొత్తం లో అమెరికా, చైనా, రష్యాలు 50% బిలియనీర్లను కలిగి ఉన్నాయి. అమెరికా అత్యధిక సంపద 902 మంది బిలియనీర్ల చేతుల్లో ఉంది. చైనాలో 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద 450 మంది చేతుల్లో, ఇండియాలో 200 మంది కుబేరుల చేతుల్లో అత్యధిక సంపద కేంద్రీకృతమైనది. కొన్ని గణాంకాల ప్రకారం ప్రపంచంలోని మొత్తం సంపదలో 43 శాతం సంపద కేవలం 1% మంది చేతుల్లో ఉంది. కుబేరుల సంఖ్య పెరుగుతున్నా, ప్రపంచంలో పేదరికం మాత్రం పోవడం లేదు.

నాటికీ ప్రపంచంలో అత్యధిక శాతం మంది అత్యల్ప ఆదాయంతో జీవిస్తూ, జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేక చెట్ల క్రింద, ఫుట్‌పాత్‌ల (%ఖఅఎవతీ టశీశీ జూఞ్ష్ర్తం%) మీద, మురికివాడల్లోను అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నారు. కొన్ని దేశాల ప్రజలు తినడానికి తిండిలేక, తాగడానికి పరిశుభ్రమైన నీరు లేక అలమటిస్తున్నారు. అడ్డదారిలో డబ్బును సంపాదించడం, బినామీల పేరుతో కోట్ల కొలది సంపదను దాచడం, అందరికీ చెందవలసిన సంపద కేవలం కొద్ది మంది చేతిలో కేంద్రీకృతం కావడం వంటి చర్యల ద్వారా పేదలు మరింత పేదలుగా, కుబేరులు సంపదలో మరింత శక్తి వంతులుగా తయారు కావడం ప్రపంచంలో జరుగుతున్న దుర్మార్గమైన అవినీతి తతంగంగా పేర్కొనవచ్చు.

తమ తెలివితేటలతో ధనవంతులుగా ఎదగడం ఒక ప్రక్రియ కాగా, అదే తెలివి తేటలతో, మోసంతో, సంపదనంతా ఒకే చోట కేంద్రీకృతం చేసుకోవడం అవినీతికి పరాకాష్ఠ. ప్రపంచ వ్యాప్తంగా ఈ అవినీతి జాడ్యం ఒక మహమ్మారిలా వ్యాపించింది. దీనికి అడ్డుకట్ట వేయడం ప్రస్తుతానికి సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. అవినీతికి, నిష్పాక్షికతకు ప్రతిరూపంగా కఠిన చట్టాలతో అవినీతిని అణచివేసే దేశాలుగా పేరుగాంచిన అమెరికా, చైనాల్లో కూడా అత్యధిక సంపద కేవలం కొద్ది కుటుంబాలకే పరిమితం కావడం ఆయా దేశాల ఆర్థిక డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. పైగా ఈ దేశాల ఆదాయం స్థిరాస్తుల పెరుగుదలవలన సాధ్యమయింది. ఆస్తుల విలువ పడిపోతే వీటి అర్థిక పతనం తథ్యం. ప్రస్తుత ప్రపంచ ఆదాయంలో అధిక శాతం రియల్ ఎస్టేట్, సాఫ్ట్‌వేర్ రంగాలనుంచి లభిస్తున్నది.

అమెరికా, చైనా, జపాన్ దేశాలు జిడిపిలో ముందంజలో ఉన్నాయి. మరికొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంతో అట్టుడికిపోతున్నాయి. ఎక్కడైతే సంపద సమానంగా పంచబడుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రపంచ జనాభా పెరుగుతున్నది. పెరుగుతున్న జనాభాకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగాలి. అప్పుడే ప్రజల జీవన ప్రమాణాల స్థాయి మెరుగుపడుతుంది. ఆర్థిక అవినీతి వలన పేదలు ఇంకా పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారిపోతున్నారు. ఆర్థిక అసమానతలు మరింత పెరిగిపోతున్నాయి.

ఇలాంటి పరిణామాలకు మూలకారణం అవినీతి, ఆర్థిక దోపిడీ. ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో అడ్డదారులు ఏర్పడుతున్నాయి. తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేయించడానికి బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం, మాదక ద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, మహిళలను అనైతిక కార్యకలాపాలకు ఉపయోగించడం, ఉగ్రవాదులను ప్రోత్సహించడం ఇలా ఒకటేమిటి ఆర్థికంగా ఎదగడానికి చేసే అనైతిక చర్యలన్నింటినీ వినియోగించుకునే మార్గాలను సుగమం చేసుకోవడానికి చేసే అరాచకాలకు నడుస్తున్న ప్రపంచ చరిత్ర నిలువుటద్దం పడుతున్నది. ఆర్థిక అవినీతి అత్యంత పాపకార్యంగా మారిపోయి, అంతర్జాతీయ సమాజాన్ని శాసిస్తున్నది. ధనార్జన కోసం సాగే వేటలో సామాన్యులు సమిధలుగా మారిపోతున్నారు. అవినీతి విషవృక్షమై, శాఖోపశాఖలుగా విస్తరించి సామాన్యుల బతుకు ముఖచిత్రాలను తలక్రిందులు చేస్తున్నది. ఇకనైనా ప్రపంచ ఆర్థిక నీతి మారాలి. అభివృద్ధి అంటే అందరికీ కనీస అవసరాలు అందుబాటులోకి రావాలి. అపారమైన సంపద కేవలం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదు. అవినీతి రహితమైన ధనార్జన, ఆర్థిక ఎదుగుదల ఆహ్వానించదగ్గ పరిణామమే. అవినీతితో సంపన్నులు కావడం ముమ్మాటికీ అవాంఛనీయం. అవినీతి కోట్లాది మంది జీవితాలకు శాపంగా పరిణమిస్తున్నది. అవినీతి పరులను సమాజం క్షమించకూడదు. విలువల విధ్వంస ఫలితంగా ఏర్పడిన ఒక వ్యవస్థీకృత నేరం అవినీతి.

# గాజాలో మానవ కల్పిత క్షామం



లేని కరవును సృష్టించి గాజాను నాశనం చేస్తున్న ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు గట్టిగా ప్రయత్నించక తప్పదు. కొన్ని నెలలుగా గాజాలో సహాయ కార్యక్రమాలు సాగిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, సహాయ సంస్థలు, డాక్టర్లు గాజా తీవ్ర దుర్భిక్షం అంచుల్లో ఉందని హెచ్చరిస్తున్నాయి. గాజాలో తిండిలేక ప్రతిరోజూ అనేక వందలాది మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నా, గాజాలో తాండవిస్తున్న తీవ్రకరవు, కాటకాలకు సంబంధించిన హృదయ విదారక కథనాలను పదేపదే ప్రపంచ దేశాలకు గాజా పౌర రక్షణ బృందాలు చాటి చెబుతున్నా ఇజ్రాయెల్ మాత్రం గత 22 నెలలుగా జాతి విధ్వంసక యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ కథనాలన్నీ కేవలం కట్టుకథలుగా తోసిపుచ్చుతోంది. ఇజ్రాయెల్ మిత్ర దేశాలు నామమాత్రపు ఆందోళన వ్యక్తం చేయడం తప్ప మరేమీ చేయడం లేదు. గతవారం ఐక్యరాజ్యసమితి(%ఖఅఱవస చీఞ్‌అశీఅం%)మద్దతు గల ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్(ఐపిసి) గాజా నగరంలోను, పరిసర ప్రాంతాల్లోనూ మానవ కల్పిత క్షామం తాండవిస్తోందని అధికారికంగా నిర్ధారించింది. పశ్చిమాసియాలో ఇటువంటి పరిస్థితి రావడం ఇదే మొదటిసారి. ఇక్కడ 5 లక్షల మందికి పైగా ఘోరమైన ఆకలితో అలమటిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి నిపుణులు చెప్పారు. ప్రతి ఐదు కుటుంబాల్లో కనీసం ఒక కుటుంబమైనా తీవ్ర ఆహార కొరతలను ఎదుర్కొంటోందని, అలాగే పిల్లల్లో ప్రతి మూడో పిల్లవాడు లేదా అంతకన్న ఎక్కువ మంది తిండిలేక అలమటిస్తున్నారని ఐపిసి వెల్లడించింది.

రోజూ ప్రతి పదివేల మందిలో కనీసం ఇద్దరైనా తిండిలేక దాపురించే రోగాలతో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించింది. ఇజ్రాయెల్ ఒక పద్ధతి ప్రకారం అడ్డంకులు సృష్టిస్తున్నందువల్లే పాలస్తీనా భూభాగంలోకి ఆహారం వెళ్లడం లేదని యుఎన్ ఎయిడ్ చీఫ్ ఫ్లెచర్ స్పష్టం చేయడం గమనార్హం. ప్రఖ్యాత సంస్థ ఏదైనా అలాంటి విధ్వంసక నివేదికను వెల్లడిస్తే రణదాహంతో అల్లాడుతున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ప్రభావం చూపిస్తుందని, అతని హృదయాన్ని ద్రవింప చేస్తుందని భావించడం పొరపాటే అవుతుంది. ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ గాజా సిటీలో ఎలాంటి కరవు లేదని వాదిస్తోంది. యుఎన్ నివేదిక హమాస్ ఉగ్రవాద సంస్థ చెప్పిన అబద్ధాల ఆధారంగా తయారు చేసిందని మండిపడింది. 2007 నుంచి ఇజ్రాయెల్ ముట్టడిలో ఉన్న గాజాలో నిత్యావసరాలు, మరే వస్తువులు ప్రవేశించకుండా ఇజ్రాయెల్ సుదీర్ఘకాలంగా ఆంక్షలు విధించింది. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసిన తరువాత ఆ ఆంక్షలను మరీ కఠినతరం చేసింది. యుద్ధ విరమణ ఒప్పందాన్ని నెతన్యాహు ఉల్లంఘించిన తరువాత 2025 మార్చి 25 న గాజాలో ఎలాంటి నిత్యావసరాలు లేదా వస్తువులు ప్రవేశించకుండా మూడు నెలల పాటు ఇజ్రాయెల్ దిగ్బంధించింది. ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ఇదివరకు నిర్వహించిన ఆహార పంపిణీ వ్యవస్థకు బదులుగా అమెరికా ఇజ్రాయెల్ సాయంతో ఏర్పాటైన గాజా హ్యూమనిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్ఎఫ్) అనే కొత్త సంస్థ ఏర్పాటైన తరువాత పరిమితంగా ఆహారాన్ని అందించడం జరుగుతోంది. దిగ్బంధంతోపాటు ఆహార పంపిణీపై ఇజ్రాయెల్ నియంత్రణ ఉండడంతో వేలాది మంది ఆకలి మంటలకు బలైపోతున్నారు. జిహెచ్ఎఫ్ కొద్దిగా ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కేంద్రాలకు అన్నార్తులైన పాలస్తీనియన్లు పరుగులు తీస్తుండడం, రద్దీని అదుపు చేయడానికి అన్న సాకున వారిపై ఇజ్రాయెల్ దళాలు, జిహెచ్ఎఫ్ వాలంటీర్లు కాల్పులు జరపడం నిత్యకృత్యమైపోతోంది. గత మే నెల నుంచి 1300 కన్నా ఎక్కువమంది పాలస్తీనియన్లు ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా, తాజాగా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకరించిందని ఖతార్, ఈజిప్టు దేశాలు ముందుకు తీసుకు వచ్చినా, కొత్తగా మళ్లీ నేరాలకు పాల్పడడానికి సిద్ధమవుతున్న రీతిలో గాజా సిటీని పూర్తిగా ఆక్రమించుకోడానికే ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేస్తోంది. గాజా నగరానికి ఉత్తరాన ఉన్న జబాలియాలోని శరణార్థుల శిబిరాలపై ఆదివారం రాత్రంతా దాడులు కొనసాగాయి. వైమానిక దాడులతోపాటు, ట్యాంకులతోనూ విరుచుకుపడుతోంది. గడిచిన 24 గంటల్లో 64 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు. గాజా సిటీలోని నాజర్ ఆస్పత్రిపై సోమవారం జరిపిన దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులతోపాటు కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 అక్టోబర్ 7న మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు 62 వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. లక్షలాది మంది గాయపడ్డారు. 200 మందికిపైగా మీడియా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

గాజా సిటీ లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగం లోకి దింపింది. మొత్తం గాజా స్ట్రిప్‌ను తన ఆధీనం లోకి తెచ్చుకోవాలన్న రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. హమాస్‌ను ఓడించి, బందీలను విడిపించేవరకు తాము నిద్రపోయేది లేదని ఇజ్రాయెల్ చెబుతోంది. గాజాలో పాలస్తీనియన్ల జీవితాలను, సమాజాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టేయాలన్నదే తన ఏకైక లక్ష్యం.

# పండుగ వేళ మహిళలకు బ్యాడ్‌న్యూస్..

# భారీగా పెరిగిన బంగారం ధర..



బంగారం ధరలు భారీగా పెరిగాయి. కొద్దిరోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు.. ఈసారి వినాయక చవితి పండుగ వేళ మహిళలకు షాక్ ఇస్తూ పెరిగాయి. మరి ఇవాళ హైదరాబాద్లో తులం బంగారం ధర ఎంతుందో ఇప్పుడు తెలుసుకుందామా.. వేళ బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. మహిళలకు షాక్ ఇస్తూ గడిచిన ఐదు రోజుల్లో 24 క్యారెట్ల గోల్డ్ రేటు ఏకంగా రూ. 1600 వరకు పెరగగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1500 మేరకు పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు, భారత్‌పై ట్రంప్ డబుల్ టారిఫ్స్ లాంటివి గోల్డ్ రేట్స్‌పై ప్రభావం చూపిస్తున్నాయ్. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1,02,220గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 93,710గా కొనసాగుతోంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1,02,070గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 93,560గా ఉంది. ఇటు బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతుంటే.. అటు వెండి ధరలు మాత్రం నేలచూపులు చూస్తున్నాయ్. గడిచిన రెండు రోజుల్లో కేజీ వెండి ధర రూ. 1100 మేరకు తగ్గింది. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 1,19,900గా ఉండగా.. హైదరాబాద్, చెన్నై, కేరళ, విజయవాడ నగరాల్లో కిలో వెండి రూ. 1,29,900గా కొనసాగుతోంది.

మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పెళ్లిళ్లు, పండగలు, ఇతర సమయాల్లో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. ఇక పండుగలు, శుభకార్యాలు, పెళ్లిళ్ల సమయాల్లో బంగారం కచ్చితంగా ఉండాల్సిందే. ముఖ్యంగా మహిళలు పసిడి ఆభరణాలు ధరించేందుకు..బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. వినాయక చవితికి ఒక రోజు ముందు మహిళలకు షాచిచ్చాయి. తగ్గినప్పుడు స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధరలు.. పెరిగినప్పుడు మాత్రం అంతకు రెట్టింపు ధరలతో నమోదు అవుతున్నాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు.. వారం రోజులుగా స్వల్పంగా తగ్గుతూ లక్ష రూపాయలకుపైగా కదలాడుతున్నాయి. ప్రస్తుతం తులం ధర కొనాలంటే లక్ష రూపాయలకుపైగానే పెట్టుకోవాల్సిందే. లక్షకు దిగువన ఉండే అవకాశం ఏ మాత్రం కనిపించడం లేదు. తులం పసిడిపై ఏకంగా 550 రూపాయల వరకు తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,060 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,550 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే.. కిలోపై 1000 రూపాయల వరకు తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,20,000 వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో మాత్రం ధర భారీగా ఉంది. కిలోకు రూ.1,30,000 వరకు ఉంది. అయితే కొన్ని గంటల వ్యవధిలోనే బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి.

# వ్యాపారం

## హైదరాబాద్‌లో టాప్ ధనవంతులు వీరే..



గత కొన్ని దశాబ్దాలుగా బిజినెస్ రంగంలో వేగంగా దూసుకుపోతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పుడు ఒక బిజినెస్ హబ్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ భాగ్యనగరం ప్రత్యేకించి..ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ధనవంతులున్నారు. అలాగే మన దేశంలో కూడా చాలా మంది ధనవంతులున్నారు. వారి వ్యాపారంతో దినదినాభివృద్ధి చెందుతున్నారు. ఇక హైదరాబాద్ విషయానికొస్తే ఇక్కడ కూడా ధనవంతులు భారీగా ఉన్నారు. వివిధ రంగాల్లో వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ మరింత సంపాదన వెనుకేసుకొస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా బిజినెస్ రంగంలో వేగంగా దూసుకుపోతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పుడు ఒక బిజినెస్ హబ్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ భాగ్యనగరం ప్రత్యేకించి ఫార్మాస్యూటికల్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో తన ముద్రను వేస్తూ ఎంతో మంది బిలియనీర్లుగా తీర్చిదిద్దుతోంది. హైదరాబాద్ నగరం వ్యాపారాలకు నిలయంగా మారింది. హైదరాబాద్ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది.

మొదటగా దివిస్ లాబొరేటరీస్ వ్యవస్థాపకుడు మురళి దివి. ఈ పేరు తప్పక ప్రస్తావించాలి. ఆయన నికర విలువ ప్రస్తుతం 9.2 బిలియన్ల అమెరికన్ డాలర్లు. దివిస్ లాబొరేటరీస్ ప్రపంచవ్యాప్తంగా క్రియాశీల ఔషధ పదార్థాలు సరఫరా చేసే అగ్రశ్రేణి కంపెనీలలో ఒకటిగా నిలిచింది.డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్: ఇక భారతీయ ఔషధ రంగంలో ప్రముఖమైన డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కూడా హైదరాబాద్ వ్యాపార కీర్తిని పెంచిన సంస్థలలో ఒకటి ఉంది. ఈ సంస్థ యజమానులు అయిన రెడ్డి కుటుంబం ప్రస్తుతం సుమారు 3.67 బిలియన్ల డాలర్ల నికర విలువను కలిగి ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే మెడిసిన్స్ తయారీలో ఈ సంస్థ ప్రత్యేక కృషి చేస్తోంది.

హెటెరో గ్రూప్: ఎయిడ్స్‌తో పాటు అనేక వ్యాధులకు అవసరమైన యాంటీ-రెట్రోవైరల్ ఔషధాలు తయారు చేసే హెటెరో గ్రూప్ కూడా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు సాధించింది. ఈ సంస్థ చైర్మన్ బి. పార్థసారథి రెడ్డి నికర విలువ 3.95 బిలియన్ల డాలర్లు. ఆరోగ్యరంగంలో అందిస్తున్న సేవల వల్ల హెటెరో గ్రూప్ దేశానికి గర్వకారణంగా నిలుస్తోంది.

బయోలజికల్: ఇక వ్యాక్సిన్ తయారీ రంగంలో కీలకంగా ఉన్న మరో కంపెనీ బయోలాజికల్ %జు%. దీన్ని మహిమా దాట్ల విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. ఒక వ్యక్తిగతంగా నిర్వహించే ఈ సంస్థ దేశ వ్యాప్తంగా అంతర్జాతీయ స్థాయిలో కూడా వ్యాక్సిన్ సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది. మహిమా దాట్ల వ్యక్తిగత నికర విలువ ప్రస్తుతం 3.3 బిలియన్ల డాలర్లు.

అరబిందో ఫార్మా: ఇక ఈ ఫార్మా సహ వ్యవస్థాపకుడు పి.వి. రాంప్రసాద్ రెడ్డి కూడా భాగ్యనగరంలో వ్యాపారం రంగంలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉన్నారు. ఆయన నికర విలువ ప్రస్తుతం 3.9 బిలియన్ల డాలర్లు. ఈ కంపెనీ ఔషధ తయారీలోనే కాకుండా, గ్లోబల్ మార్కెట్‌లో విస్తరించడంలోనూ ముఖ్యమైన స్థానం సంపాదించింది.

# క్రీడలు

## ఆసియా కప్‌కి జట్టు ప్రకటించిన ఒమన్.. కెప్టెన్ ఎవరంటే..



%ఆసియాకప్-2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రికెట్ బోర్డులు ఒక్కొక్కటిగా తమ జట్లను ప్రకటిస్తున్నాయి. తాజాగా ఒమన్ కూడా ఈ టోర్నీలో పాల్గొనే జట్టును ప్రకటించింది. 17 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం వెల్లడించింది. ఈ జట్టుకు భారత సంతతికి చెందిన ఓపెనింగ్ బ్యాటర్ జతీందర్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. జతీందర్ పంజాబ్‌లోని లుథియానాలో జన్మించాడు. ఇతనితో పాటు వినాయక్ శుక్లా, సమయ్ శ్రీవాస్తవ, ఆర్యన్ బిస్త్ తదితర భారత సంతతికి చెందిన ఆటగాళ్లు ఉన్నారు.

మరోవైపు సూఫియాన్ యూసుఫ్, జిక్రియా ఇస్లాం, ఫైజల్ షా, నదీం ఖాన్ కొత్తగా టి20 జట్టులో చోటు దక్కించుకున్నారు. ఒమన్ తొలిసారి ఆసియాకప్‌లో ఆడే అర్హత సాధించడం కొసమెరుపు. ఒమన్.. భారత్, పాకిస్థాన్, యుఎఇ ఉన్న గ్రూప్-ఎలో చోటు దక్కించుకుంది. సెప్టెంబర్ 12న ఒమన్ తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 15న యుఎఇతో, సెప్టెంబర్ 19న భారత్‌తో మ్యాచ్ ఆడుతుంది. ఒమన్ తొలిసారి ఆసియాకప్

## జకోవిచ్ శుభారంభం





పతిష్ఠాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో సెర్బియా యోధుడు, ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ శుభారంభం చేశాడు. అయితే 13వ సీడ్ డానియల్ మెద్వెదేవ్ (రష్యా) తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. మహిళల సింగిల్స్‌లో నాలుగో సీడ్ జెస్సికా పెగులా (అమెరికా), మాజీ నంబర్‌వన్ విక్టోరియా అజరెంకా (బెలారస్) రెండో రౌండ్‌కు చేరుకున్నారు. అంతేగాక 16వ సీడ్ బెలిండా బెన్సిక్ (స్విట్జర్లాండ్), ఏడో సీడ్ జస్మయిన్ పౌలిని (ఇటలీ) తదితరులు కూడా తొలి రౌండ్‌లో విజయం సాధించి ముందంజ వేశారు. పెగులా మొదటి రౌండ్‌లో 60, 64తో మేయర్ షెరిఫ్ (ఈజిప్ట్)ను ఓడించింది. తొలి సెట్‌లో పెగులా చెలరేగి ఆడింది. ప్రత్యర్థికి ఒక్క గేమ్ కూడా గెలిచి అవకాశం ఇవ్వకుండా సెట్‌ను దక్కించుకుంది.రెండో సెట్‌లో ప్రత్యర్థి నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైనా చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకుంటూ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. వెటరన్ క్రీడాకారిణి అజరెంకా తొలి రౌండ్‌లో చెమటోడ్చి నెగ్గింది. అమెరికా క్రీడాకారిణి హీనా ఇనొయితో జరిగిన పోరులో అజరెంకా 76, 64తో విజయం సాధించింది. హీనా అసాధారణ ఆటతో అజరెంకాను ముప్పుతిప్పలు పెట్టింది. ఇక పౌలిని తొలి రౌండ్‌లో 62, 76తో ఆస్ట్రేలియాకు చెందిన డెస్టాని ఐవాను ఓడించింది. తొలి సెట్‌లో పౌలినికి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. కానీ రెండో సెట్‌లో డెస్టాని అద్భుత పోరాట పటిమను కనబరిచింది. కానీ ట్రైబ్రేకర్ వరకు వెళ్లిన సెట్‌లో పౌలిని విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకుంది. బెన్సిక్ 63, 63తో చైనాకు చెందిన జాంగ్‌పై విజయం సాధించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన బెన్సిక్ వరుసగా రెండు సెట్లు గెలిచి ముందంజ వేసింది. అన్నా బిన్‌కొవా తొలి రౌండ్‌లో 63, 61తో యులియా (ఉక్రెయిన్)ను ఓడించి రెండో రౌండ్‌కు చేరుకుంది.పురుషుల సింగిల్స్‌లో మాజీ ఛాంపియన్ నొవాక్ జకోవిచ్ రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. అమెరికా ఆటగాడు లర్నర్ టీన్‌తో జరిగిన పోరులో నొవాక్ 61, 76, 62తో జయకేతనం ఎగుర వేశాడు. ఆరంభం నుంచే నొవాక్ దూకుడుగా ఆడాడు. ఎలాంటి ప్రతిఘటన లేకుండానే తొలి సెట్‌ను దక్కించుకున్నాడు. కానీ రెండో సెట్‌లో నొవాక్‌కు ప్రత్యర్థి నుంచి పోటీ ఎదురైంది. అయితే ట్రైబ్రేకర్‌లో జకోవిచ్ సెట్‌ను సొంత ంచేసుకున్నాడు. మూడో సెట్‌లో నొవాక్‌కు ఎదురే లేకుండా పోయింది. చివరి వరకు దూకుడుగా ఆడిన నొవాక్ అలవోక విజయంతో ముందంజ వేశాడు. మరోవైపు రష్యా స్టార్ ఆటగాడు మెద్వెదేవ్ తొలి రౌండ్‌లోనే ఓటమి పాలయ్యాడు. ఫ్రాన్స్‌కు చెందిన బెంజిమన్ బొంజితో జరిగిన ఐదు సెట్ల హోరాహోరీ సమరంలోపోరాడి ఓడాడు.

# శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం!

వినాయక చవితి రోజు ప్రాతఃకాలమే లేచి ఇంటిని శుభ్రం చేసుకుని, నీళ్ళతో కడగాలి. తరువాత ఇంటిలోని సభ్యులందరూ తలంటుకుని స్నానం చేసి, ఉతికిన బట్టలు ధరించాలి. గుమ్మాలను మామిడాకులతో అలంకరించుకోవాలి. వ్రతం చేయాలనుకునే ప్రదేశంలో పీట వేసి, పసుపుతో విఘ్నేశ్వరుని చేసి, తమలపాకుల చివర తూర్పు వైపుకుగానీ, ఉత్తరం వైపుకు గానీ ఉంచుకోవాలి. ఒక పళ్ళెంలో బియ్యం పోసుకుని వాటిపై తమలపాకులను పెట్టుకోవాలి. అగరవత్తులు వెలిగించి దీపారాధన చేసి..ఓం దేవీంవాచ మజనయంత దేవాస్తాం విశ్వరూపా: పశవో వదంతి సానో మంద్రేష మూర్జం దుహానాధే నుర్వాగాస్మానుప సుష్టుతైతు అయం ముహూర్తస్సుముహూర్తోస్తు శ్లోకం: యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళాః
తయోః సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళం అని చదవాలి.

పీటపై వినాయకుడి విగ్రహాన్ని ఉంచుకుని. పాలవెల్లికి పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, దాన్ని విఘ్నేశ్వరుని తలపై వచ్చేలా తాళ్ళు కట్టి పైన కట్టుకోవాలి. పాలవెల్లిపై పత్రి వేసుకుని పాలవెల్లి నలువైపులా మొక్కజొన్న పొత్తులను కట్టుకుని, పళ్ళతో అలంకరించుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్ళు, కుడుములు, గారెలు, పాయసం మొదలైన పిండివంటలు చేసుకుని దగ్గర పెట్టుకోవాలి. వినాయకుడి ప్రతిమ ఎదురుగా పీటపై కొన్ని బియ్యం పోసుకుని దానిపై రాగి, వెండి లేదా మట్టి పాత్రకు పసుపు రాసి, పాత్రపై జాకెట్టు గుడ్డ వేసి, మామిడాకులు కొన్ని ఉంచి దానిపై కొబ్బరికాయ ఉంచి కలశం ఏర్పాటు చేసుకోవాలి.

పూజకు కావలసిన సామాగ్రి

పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూల దండలు, అరటిపండ్లు, కొబ్బరికాయలు, బెల్లం లేదా చక్కెర, పంచామృతం, తోరం, కుందులు, నెయ్యి, నూనె, దీపారాధనకు వత్తులు,21 రకాల ఆకులు (పత్రి), ఒక గ్లాసులో చెంచా లేదా ఉద్ధరిణ, పళ్ళెం పెట్టుకోవాలి (ఆచమనం చేయడానికి). మూడు తమలపాకులు, రెండు వక్కలు, రెండు పళ్ళు, దక్షిణ ఉంచుకోవాలి. ఆచమనం చేసిన తరువాత చేతులు తుడుచుకోవడానికి ఒక తువ్వాలు. పూజ చేసేవాళ్ళు బొట్టు పెట్టుకుని పీటపై కూర్చోవాలి.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం
చతుర్భుజం!
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప
శాంతయే!!
అయం ముహూర్తః సుముహూర్తోస్తు
తదేవలగ్నం సుదినం తదేవ
తారాబలం చంద్రబలం తదేవ
విద్యాబలం తదేవ
లక్ష్మీపతేతేంఘ్రియుగం స్మరామి
యశ్శివోనామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయమంగళమ్
అని చదువుతూ పీటమీద తూర్పుముఖంగా కూర్చోవాలి. పసుపుతో చేసిన వినాయకుడికి కుంకుమబొట్టు పెట్టి అక్షింతలు చల్లి నమస్కరించాలి.

**శ్రీవినాయక వ్రత కథ**

వ్రతకథ చదివేవారు, పూజలో కూర్చున్నవాళ్ళు ముందు కొన్ని అక్షతలు చేతిలో ఉంచుకోవాలి. కథ పూర్తయిన తరువాత వాటిని శిరస్సుపై వేసుకోవాలి. పూర్వం చంద్రవంశానికి చెందిన ధర్మరాజు జ్ఞాతుల వలన సిరి సంపదలన్నీ పోగొట్టుకున్నాడు. భార్యతోనూ, తమ్ములతోనూ వనవాసం చేస్తూ ఒకనాడు నైమిశారణ్యాకి చేరుకున్నాడు.అక్కడ శౌనకాది ఋషులకు అనేక పురాణ రహస్యాలను బోధిస్తున్న సూత మహామునిని దర్శించి, నమస్కరించి 'ఋషివర్యా! మేము రాజ్యాధికారాన్నీ,సమస్త వస్తు వాహనాలనూ పోగొట్టుకున్నాం. ఈ కష్టాలన్నీతీరి, పూర్వవైభవాన్ని పొందేలా ఏదైనా సులభమైన వ్రతాన్ని చెప్పండి' అని ప్రార్థించాడు. అప్పుడు సూతుడు ధర్మరాజుకు.. వినాయకవ్రతం చేస్తే కష్టాలు తొలగిపోయి, సమస్త సౌఖ్యాలు కలుగుతాయంటూ ఇలా చెప్పసాగాడు. 'ఒకసారి కుమారస్వామి పరమశివుణ్ణి దర్శించి తండ్రీ! మానవులు ఏ వ్రతం చేయడం వలన వంశవృద్ధిని పొంది, సమస్త కోరికలూ తీరి సకల శుభాలనూ విజయాలనూ, వైభవాలనూ పొందగలుగుతారో అటువంటి వ్రతాన్ని చెప్పండి అని కోరాడు.

అందుకు శివుడు'నాయనా! సర్వసంపత్కరము, ఉత్తమము, ఆయుష్కామ్యార్థ సిద్ధిప్రదమూ అయిన వినాయక వ్రతమనేదొకటుంది. దీన్ని భాద్రపద శుద్ధ చవితినాడు ఆచరించాలి. ఆ రోజు ఉదయమే నిద్రలేచి స్నానం చేసి, నిత్యకర్మలు నెరవేర్చుకుని తమ శక్తి మేరకు బంగారంతోగానీ, వెండితోగానీ లేదా మట్టితోగానీ విఘ్నేశ్వరుడి బొమ్మను చేసి, తమ ఇంటికి ఉత్తర దిక్కులో బియ్యాన్ని పోసి మండపాన్ని నిర్మించి, అష్టదళ పద్మాన్ని ఏర్పరచాలి. అందులో గణేశుడి ప్రతిమని ప్రతిష్టించాలి. అనంతరం శ్వేతగంధాక్షతలు,పుష్పాలు, పత్రాలతో పూజించి, ధూపదీపాలను, వెలగ, నేరేడు మొదలైన ఫలములను రకమునకు ఇరవై ఒకటి చొప్పున నివేదించాలి.

నృత్య, గీత, వాద్య,పురాణ పఠనాదులతో పూజను ముగించి యథాశక్తి వేదవిదులైన బ్రాహ్మణులకి దక్షిణ, తాంబూలాదులు ఇవ్వాలి. బంధుజనంతో కలిసి భక్ష్య భోజ్యాదులతో భోజనం చేయాలి. మరునాడు ఉదయం స్నానసంధ్యలు పూర్తిచేసుకుని గణపతికి పునఃపూజ చేయాలి. విప్రులను దక్షిణ తాంబూలాలతో తృప్తులను చేయాలి. ఈ విధంగా ఎవరైతేవినాయక వ్రతాన్ని చేస్తారో వాళ్ళకి గణపతి ప్రసాదం వలన సకలకార్యాలూ సిద్ధిస్తాయి. అన్ని వ్రతాల్లోకీ అత్యుత్తమైన ఈ వ్రతం




త్రిలోక ప్రసిద్ధమై దేవముని గంధర్వాదుల అందరిచేతా ఆచరింపబడింది' అని పరమశివుడు కుమారస్వామికి చెప్పాడు.కనుక ధర్మరాజా, నువ్వు కూడా ఈ వ్రతాన్ని ఆచరించినట్లయితే నీ శత్రువులను జయించి సమస్త సుఖాలనూ పొందుతావు. గతంలో విదర్భ యువరాణి దమయంతి ఈ వ్రతం చేయడం వల్లనే తాను ప్రేమించిన నలమహారాజును పెళ్ళాడగలిగింది. కృష్ణుడంతటి వాడు ఈ వ్రతం చేయడం వల్లనే శమంతకమణితో బాటుగా జాంబవతీ సత్యభామలనే ఇద్దరు కన్యామణులను కూడా పొందగలిగాడు. ఆ కథ చెబుతాను విను' అంటూ ఇలా చెప్పసాగాడు.

పూర్వం గజముఖడయిన గజాసురుడు శివుడికోసం తపస్సు చేశాడు. అతనితపస్సుకు మెచ్చి పరమశివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. గజాసురుడు 'స్వామీ నువ్వు నా ఉదరమందే నివశించాలి' అని కోరాడు. దాంతో భక్తసులభుడైన శివుడు అతడి కుక్షియందు ఉండిపోయాడు. జగన్మాత పార్వతి భర్తను వెదుకుతూ ఆయన గజాసురుని కడుపులో ఉన్నాడని తెలుసుకుంది. ఆయన్ను దక్కించుకునే ఉపాయం కోసం శ్రీమహావిష్ణువును ప్రార్థించింది. శ్రీహరి బ్రహ్మాది దేవతలను పిలిపించి చర్చించాడు. గజాసుర సంహారానికి గంగిరెద్దు మేళమే తగినదని నిర్ణయించారు. నందీశ్వరున్ని గంగిరెద్దుగా అలంకరించారు. బ్రహ్మాది దేవతలందరూ తలకొక వాయిద్యాన్ని ధరించారు. మహావిష్ణువు చిరుగంటలు, సన్నాయిలు ధరించాడు. గజాసుర పురానికి వెళ్ళి గంగిరెద్దును ఆడిస్తుండగా గజాసురుడు విని, వారిని పిలిపించి తన భవనం ఎదుట గంగిరెద్దును ఆడించమని కోరాడు. బ్రహ్మాదిదేవతలు రసరమ్యంగా వాద్యాలను వాయిస్తుండగా జగన్నాటక సూత్రధారియైన హరి చిత్ర విచిత్రంగా గంగిరెద్దును ఆడించాడు.

గజాసురుడు పరమానందభరితుడై ఏమి కావాలో కొరుకోండి ఇస్తాను అని అన్నాడు. అంతట శ్రీహరి గజాసురున్ని సమీపించి 'ఇది శివుని వాహనమైన నంది, శివుణ్ణి కనుగొనడానికి వచ్చింది. శివుణ్ణి అప్పగించు' అని కోరాడు. ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపోయాడు. వచ్చినవాడు రాక్షసాంతకుడైన శ్రీహరి అని తెలుసుకున్నాడు. తనకు మరణం నిశ్చయమనుకున్నాడు. తన గర్భంలో ఉన్న పరమేశ్వరుణ్ణి ఉద్దేశించి 'స్వామీ నా శిరస్సును త్రిలోక పూజ్యముగా చేసి, నా శరీరాన్ని నువ్వు ధరించు' అని ప్రార్థించాడు. తన గర్భంలో ఉన్న శివుణ్ణి తీసుకోవచ్చునని విష్ణుమూర్తికి అంగీకారం తెలియజేశాడు. అంత శ్రీహరి నందిని ప్రేరేపించగా, నంది తన కొమ్ములతో గజాసురుని ఉదరాన్ని చీల్చాడు. బ్రహ్మాది దేవతలకు వీడ్కోలు చెప్పి శ్రీహరి వైకుంఠానికి వెళ్ళగా, శివుడు నందినెక్కి కైలాసానికి వెళ్ళాడు.

వినాయకోత్పత్తి కైలాసంలో పార్వతి భర్త రాకను గురించి విని సంతోషించింది. స్వాగతం చెప్పేందుకు స్నానాలంకార ప్రయత్నంలో తనకై ఉంచిన నలుగుపిండితో పరధ్యానముగా ఒక ప్రతిమను చేసింది. అది చూడముచ్చటైన బాలుడుగా కనిపించింది. దానికి ప్రాణం పోయాలనిపించి, తన తండ్రి ద్వారా పొందిన మంత్రంతో ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్ట చేసింది. ఆ దివ్యసుందరుని వాకిట్లో ఉంచి, ఎవరినీ లోనికి రానివ్వరాదని చెప్పి లోపలకు వెళ్ళింది. కాసేపటికి శివుడు వచ్చాడు. వాకిట్లో ఉన్న బాలుడు పరమశివుణ్ణి అభ్యంతర మందిరంలోనికి పోనివ్వకుండా అడ్డుకున్నాడు. తన ఇంట్లో తనకే అవరోధమా అని శివుడు కోపంతో రగిలిపోయాడు. రౌద్రంతో ఆ బాలుని శిరచ్ఛేదం చేసి, లోపలికి వెళ్ళాడు. శివపార్వతులు సంభాషణల మధ్య ద్వారం దగ్గరి బాలుడి గురించి మాటలు దొర్లాయి. శివుడు తాను ఆ బాలుడి శిరస్సు ఖండించినట్లు తెలిపాడు. విషయం తెలుసుకున్న పార్వతి విలపించింది. శివుడు కూడా చింతించాడు. వెంటనే తనవద్దనున్న గజాసురుని శిరస్సును ఆ బాలుడి మొండెమునకు అతికించి ఆ శిరస్సుకు శాశ్వతత్వాన్ని త్రిలోక పూజ్యతను కలిగించాడు. గణేశుడు గజాననుడై శివపార్వతుల ముద్దుల పట్టియైనాడు. ఆ తరువాత శివపార్వతులకు కుమారస్వామి జన్మించాడు.

విఘ్నేశాధిపత్యం

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు, పరమేశ్వరుని సేవించి విఘ్నములకు ఒక అధిపతిని ఇమ్మని కోరారు. గజాననుడు తాను జ్యేష్టుడను గనుక ఆధిపత్యం తనకు ఇమ్మని కోరాడు. గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు కాబట్టి ఆధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని వేడుకున్నాడు. అందుకు శివుడు తన కుమారులనుద్దేశించి 'మీ ఇరువురిలో ఎవరు ముల్లోకములలోని పవిత్ర నదులన్నింటిలో స్నానంచేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఈ ఆధిపత్యం లభిస్తుందని చెప్పాడు. అంత కుమారస్వామి తన వాహనం నెమలిపై వెంటనే బయలుదేరాడు. గజాననుడు అచేతనుడయ్యాడు. మందగమనుడైన తాను తన వాహనం అయిన ఎలుకపై ముల్లోకాల్లోని నదులన్నింటిలో వేగంగా స్నానం చేసి రావడం కష్టసాధ్యమనీ తరుణోపా యం చెప్పమనీ తండ్రినివేడుకున్నాడు.

వినాయకుని బుద్ధి సూక్ష్మతకు మురిసిపోయిన శివుడు నారాయణ మంత్రాన్నిఅనుగ్రహించాడు. నారములు అనగా జలములు, జలములన్నీ నారాయణుని ఆధీనములు. అంటే నారాయణ మంత్రం ఆధీనంలో ఉంటాయి. వినాయకుడు ఆ మంత్రం చదువుతూ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేయ డం ప్రారంభించాడు. ఆ మంత్రం ప్రభావం వల్ల ప్రతి తీర్థంలోనూ కుమారస్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షం కావడం ప్రారంభించాడు. ఇలా మూడుకోట్ల యాభైలక్షల నదులలో వినాయకుడే ముందుగా స్నానమాచరించడం చూసి కుమారస్వామి ఆశ్చర్యపడి కైలాసానికి వెళ్ళాడు. తండ్రి పక్కన ఉన్న గజాననున్ని చూసి, నమస్కరించి 'తండ్రీ,అన్నగారి మహిమ తెలియక ఆధిపత్యం అడిగాను, క్షమించండి. ఈ ఆధిపత్యం అన్నగారికే ఇవ్వండి' అని ప్రార్థించాడు.

చంద్రుని పరిహాసం

అంత పరమేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితినాడు గజాననునికి విఘ్నాధిపత్యం ఇచ్చాడు. ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి కుడుములు, ఉండ్రాళ్ళు మొదలైన పిండివంటలు, టెంకాయలు, తేనె, అరటిపండ్లు, పానకం, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజించగా విఘ్నేశ్వరుడు సంతుష్టుడై కొన్ని భక్షించి, కొన్ని వాహనమునకిచ్చి, కొన్ని చేత ధరించి సూర్యాస్తమయ వేళకు కైలాసానికి వెళ్ళి తల్లిదండ్రులకు ప్రణామం చేయబోయాడు. ఉదరం భూమికానిన చేతులు భూమి కానవు, చేతులు భూమికానిన ఉదరం భూమి కానదు ఈ విధంగా ఇబ్బంది పడుతుండగా, శివుని శిరస్సులోఉన్న చంద్రుడు వినాయకుడి అవస్థ చూసి నవ్వాడు. రాజదృష్టి సోకిన రాళ్ళు కూడా నుగ్గవుతాయి అన్నట్లు విఘ్నదేవుని ఉదరం పగిలి లోపలున్న కుడుములన్నీఆ ప్రదేశంలో పడి వినాయకుడు మృతి చెందాడు. అది చూసి పార్వతీదేవి ఆగ్రహంతో చంద్రుని పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించాడు కాబట్టి నిన్ను చూసినవారు పాపాత్ములై నీలాప నిందలు పొందుదురు గాక అని శపించింది. ఇప్పుడు ఒక కొబ్బరికాయ కొట్టి నీళ్ళు వినాయక విగ్రహంపై చల్లాలి. విఘ్నాలను తొలగించి సకల శుభాలనందించే గణపతిని భాద్రపద శుద్ధ చవితి రోజున పూజించడం యుగయుగాలుగా ఆనవాయితీగా వస్తోంది. గణపతి పూజలో ఎప్పుడూ చిన్న పొరపాటు కూడా జరగకూడదని అంటారు. మరి శాస్త్రోక్తంగా వినాయక చవితి పూజను ఎలా చేసుకోవాలో, గణనాథునికి ఎలాంటి నైవేద్యాలు పెట్టాలో ఈ కథనంలో తెలుసుకుందాం.

ప్రథమ పూజలందుకునే గణనాథుడు

స్కాందపురాణం, బ్రహ్మ వైవర్తన పురాణం, నారద పురాణంలో వివరించిన ప్రకారం వినాయకుని తలచుకుంటే తలపెట్టిన కార్యక్రమం ఏదైనా దిగ్విజయంగా సాగుతుంది. ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి నాడు దేశంలోని ప్రతి ఇంట్లో పాలవెల్లి కట్టి గణేశుని పూజించి, వీధుల్లో పందిళ్లు వేసి సంబరంగా వినాయక నవ రాత్రులను జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ వినాయక చవితి పండుగను కుల మత, జాతులకు అతీతంగా జరుపుకోవడం మరో విశేషం.

పూజలో పొరపాట్లు కూడదు

గణనాథుని పూజకు భక్తిశ్రద్ధలు ఎంత ప్రధానమో పూజలో పొరపాట్లు చేయకుండా ఉండడం కూడా అంతే ప్రధానం. వినాయక చవితి పూజ శాస్త్రోక్తంగా ఎలా చేయాలో చూద్దాం.

వినాయక చవితి ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం, ఈ ఏడాది భాద్రపద మాసం శుక్ల పక్ష చవితి ఆగస్టు 26, మంగళవారం మధ్యాహ్నం 1:54 గంటలకు మొదలై, ఆగస్టు 27, బుధవారం మధ్యాహ్నం 3:44 గంటల వరకు కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యోదయంతో తిథి ఉన్న రోజునే పండుగ చేసుకోవాలి కాబట్టి వినాయక చవితి పండుగ ఆగస్టు 27 బుధవారం రోజునే చేసుకోవాలి.

వినాయక చవితి పూజకు శుభ సమయం

ఆగస్టు 27వ తేదీ బుధవారం ఉదయం 11:47 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1:41 వరకు అత్యంత శుభ ప్రదంగా ఉంది. ఈ ముహూర్తంలో గణపతిని ప్రతిష్ఠించి పూజిస్తే ఐశ్వర్యం, సౌభాగ్యం, విజయం సిద్ధిస్తాయని శాస్త్రవచనం. మరి పూజ శాస్త్రోక్తంగా ఎలా చేయాలో చూసేద్దాం.

పూజకు ఇలా సిద్ధం అవుదాం

వినాయక చవితి రోజున ప్రాతఃకాలమే లేచి ఇంటిని శుభ్రం చేయాలి. తర్వాత తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలను ధరించాలి. ఇంటి గుమ్మానికి మామిడాకులు తోరణాలు కట్టి, పూల మాలలతో ఇంటిని అలంకరించాలి. ఇంట్లో సాంబ్రాణి ధూపం వేయాలి. ఓ పీటకు పసుపు రాసి ఇంటికి ఈశాన్య భాగంలో లేదా ఉత్తర దిక్కులో ఉంచాలి. ఓ పళ్లెంలో బియ్యం పోసి వాటిపై తామరాకును ఉంచుకోవాలి.

వినాయకుని ప్రతిష్ఠ

మట్టి గణపతిని తామరాకుపై ప్రతిష్ఠించుకోవాలి. పాలవెల్లికి పసుపు, కుంకుమలు రాసి, రకరకాల కూరగాయలతో, పండ్లతో, మొక్కజొన్న పొత్తులతో అలంకరించుకోవాలి. పాలవెల్లిని వినాయకుని శిరసుపై పందిరి లాగా వచ్చేలా అమర్చుకోవాలి. వినాయకునికి మండపానికి నలువైపులా అరటి పిలకలను అమర్చుకోవాలి. వెండి, రాగి లేదా ఇత్తడితో తయారు చేసిన కలశ పాత్రను తీసుకుని పసుపు రాసి, అందులో గంగాజలం, నీళ్లు పోసి, పైన టెంకాయ, జాకెట్ ముక్క ఉంచి కలశం ఏర్పాటు చేయాలి. దీపారాధన చేసి, అగరుబత్తీలు వెలిగించాలి. అనంతరం ఆచమనం, ప్రాణాయామం చేసి పూజను మొదలు పెట్టుకోవాలి.

ముందుగా కలశంలోకి సమస్త నదీ జలాలను ఆవాహన చేసి ఆ జలంలో అక్షింతలు వేసి మామిడాకుతో మూడుసార్లు తిప్పుతూ కలశ పూజను చేసుకోవాలి.

పసుపు గణపతి

ముందుగా ఒక తమలపాకులో పసుపు గణపతిని చేసుకొని గణేశ షోడశ నామాలతో పూజించి బెల్లం, అరటి పండు నివేదించి హారతి ఇవ్వాలి.

వినాయక చవితి పూజ ప్రారంభం

ఇప్పుడు వినాయకుని విగ్రహానికి షోడశోపచార పూజలు చేయాలి. ముందుగా స్వామిని ఆహ్వానించి, ఆచమనం ఇచ్చి, పంచామృత స్నానం చేయించి, నూతన వస్త్రయుగ్మం, యజ్ఞోపవీతం సమర్పించి, అథాంగ పూజ సమంత్రకంగా చేయాలి. తర్వాత పూవులు, అక్షింతలు వేస్తూ అష్టోత్తర శతనామాలతో స్వామిని అర్చించాలి. తరువాత 21 రకాల పత్రితో శాస్త్రోక్తంగా పత్రి పూజను నిర్వహించాలి.

ధూప దీప దర్శనం

అనంతరం వినాయకునికి ధూపం వేసి, దీపం దర్శింపజేయాలి. ఇప్పుడు 21 రకాల పిండి వంటలు, భక్ష్య భోజ్య చోష్య, లేహ్య పానీయాలతో కూడిన మహా నైవేద్యాన్ని సమర్పించాలి. పిండివంటలలో ముఖ్యంగా ఉండ్రాళ్ళు, కుడుములు, మోదకాలు, గారెలు, బూరెలు ఉంటే మంచిది. చివరగా దక్షిణ తాంబూలాదులు సమర్పించి మంగళ హారతులు ఇవ్వాలి. అనంతరం వినాయక చవితి వ్రత కథను చదువుకుని అక్షింతలు వేసుకోవాలి. వినాయకుని సమక్షంలో గుంజీళ్లు తీయాలి. సాయంత్రం పునః పూజ చేసి వినాయకుని కొంచెం పక్కకు జరిపి ఉంచుకుంటే పక్క రోజు నిమజ్జనం చేసుకోవచ్చు. కొంతమంది 3, 5, 7, లేదా 9 రోజుల పాటు వినాయకుని పూజించి 10 వ రోజు నిమజ్జనం చేస్తారు. అది వారి ఇంటి ఆనవాయితీని అనుసరించి ఉంటుంది. ఈ విధంగా శాస్త్రోక్తంగా ఎవరైతే గణనాథుని అర్చించి పూజిస్తారో వారికి జీవితంలో తలపెట్టిన పనుల్లో ఎలాంటి ఆటంకాలు ఉండకుండా సకల శుభాలు చేకూరుతాయని శాస్త్రవచనం.